# కన్నతల్లిని కడ తీర్చిన కసాయి కొడుకు



-ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు చిత్రీకరించే యత్నం

-తాండూరు మండలం ఎల్మకన్నలో ఘటన

-నేరస్తుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు!

-కేసు నమోదు చేసినట్లు వెల్లడించిన -కరణ్ కోట్ ఎస్సై వినోద్


జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
మంగళవారం 28 ఏప్రిల్ 2026
www.prajajyothinews.com
పేజీలు :10





## నోటీసుల గడువు ముగిసినా...

# స్పందించని శిల్పా యాజమాన్యం

నిబంధనలతో మాకేం పని.. మాది ఇష్టా రాజ్యం..

తోచిన చోట లేఅవుట్ వేస్తాం..

అధికార పార్టీ అండ..అధికారుల దండ:

యదేచ్ఛగా భూ దందా

మామూళ్లు'గానే తీసుకుంటున్న మున్సిపల్ అధికారులు

శామీర్ పేట్, ఏప్రిల్ 27,(ప్రజాజ్యోతి) నిబంధనలతో మాకేం పని.. మాది ఇష్టా రాజ్యం.. తోచిన చోట లేఅవుట్ వేస్తాం.. అమ్ముకుంటాం.. అంటున్నారు శిల్పా వెంచర్ యాజమాన్యం. అందుకే కావొచ్చు ఎలాంటి అనుమతులు పొందకుండా పంట పొలాలను కమర్షియల్ అవసరాలకు అమ్మేస్తున్నారు.మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఉద్దెమర్రి సర్వే నంబర్ 96లో 'శిల్పా ఇన్ఫ్రా టెక్' సంస్థ నిర్వహిస్తున్న 'విల్లింగ్ ఉడ్స్' ప్రాజెక్టు భారీ అక్రమ లే అవుట్ చేసింది. అయితే దీనికి అవసరమైన ప్రక్రియలేవీ చేయడం లేదు. కన్వర్షన్ చేయించకుండానే లే అవుట్ వేస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.ఇలాంటి శిల్పా వెంచర్ కు ఎలాంటి అనుమతులు లేవని, వాటికి సంబంధించిన

## కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ ఎమ్మెల్యే శ్రీగణేష్

- 25 కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేసిన చెక్కులు పంపిణీ

- సంక్షేమ పథకాలపై ఎమ్మెల్యే ప్రశంసలు

బోయిన్ పల్లి, ఏప్రిల్ 27. (ప్రజా జ్యోతి): కంటోన్మెంట్ ప్రాంతానికి చెందిన సికింద్రాబాద్ మండల పరిధిలోని 25 కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేసిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను సోమవారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ శ్రీగణేష్ తన క్యాంపు కార్యాలయంలో తహసీల్దార్‌తో కలిసి లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కుటుంబాలకు ఆర్థిక భరోసా అందించే ఈ పథకం అనేక కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపుతోందని అన్నారు. సంక్షేమ పథకాలు అర్హులందరికీ నేరుగా, వేగంగా చేరేలా చూడటం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఆడబిడ్డల వివాహ భారాన్ని తగ్గించడం, కుటుంబాలను ఆర్థికంగా




బోయిన్ పల్లి, ఏప్రిల్ 27. (ప్రజా జ్యోతి): కంటోన్మెంట్ ప్రాంతానికి చెందిన సికింద్రాబాద్ మండల పరిధిలోని 25 కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేసిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను సోమవారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ శ్రీగణేష్ తన క్యాంపు కార్యాలయంలో తహసీల్దార్‌తో కలిసి లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కుటుంబాలకు ఆర్థిక భరోసా అందించే ఈ పథకం అనేక కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపుతోందని అన్నారు. సంక్షేమ పథకాలు అర్హులందరికీ నేరుగా, వేగంగా చేరేలా చూడటం ప్రభుత్వ ప్రధాన


## జనాభా లెక్కల స్వీయ గణనలో పాల్గొనండి

### - ఎంఎంసి కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి



ఉప్పల్ ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి జనాభా లెక్కల ప్రక్రియలో భాగంగా స్వీయ గణన ప్రక్రియను ప్రభుత్వం ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి తెలిపారు. ఈ విధానం ద్వారా కుటుంబ సభ్యులు తమ ఇంటి వివరాలను స్వయంగా ఆన్‌లైన్ లో నమోదు చేసుకునే అవకాశం కల్పించబడిందన్నారు ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు ప్రజలు అధికారిక వెబ్‌సైట్ ష్ట్రీజూ://ంవ.ఎవఅంబం.స్త్రశీజ.అఅ ద్వారా స్వీయ గణన పూర్తి చేసుకోవచ్చని సూచించారు. ఇందుకోసం మొబైల్ నంబర్ ద్వారా లాగిన్ అయి, ఓటిపి ధృవీకరణ అనంతరం కుటుంబ వివరాలు నమోదు చేయాల్సి ఉంటుందని వివరించారు. నమోదు అనంతరం ఒక ప్రత్యేక నంబర్ జనరేట్ అవుతుందనీ తెలిపారు. ఈ ప్రత్యేక నంబర్ ను మన ఇంటికి వచ్చే జనగణన అధికారికి చూపించాలన్నారు. స్వీయ గణన ద్వారా సమయం ఆదా అవడంతో పాటు జనాభా లెక్కల ప్రక్రియ మరింత పార దర్శకంగా సాగ

## కెసిఆర్ ను కలిసిన చిర్రా రవీందర్ యాదవ్



# నోటీసుల గడువు ముగిసినా స్పందించని శిల్పా యాజమాన్యం

## నిబంధనలతో మాకేం పని.. మాది ఇష్టా రాజ్యం.. తోచిన చోట లేఅవుట్ వేస్తాం.. అధికార పార్టీ అండ..అధికారుల దండ: యదేచ్ఛగా భూ దందా మామూళ్ళ'గానే తీసుకుంటున్న మున్సిపల్ అధికారులు








**శామీర్ పేట్, ఏప్రిల్ 27, (ప్రజాజ్యోతి)** నిబంధనలతో మాకేం పని.. మాది ఇష్టా రాజ్యం.. తోచిన చోట లేఅవుట్ వేస్తాం.. అమ్ముకుంటాం.. అంటున్నారు శిల్పా వెంచర్ యాజమాన్యం. అందుకే కావొచ్చు ఎలాంటి అనుమతులు పొందకుండా పంట పొలాలను కమర్షియల్ అవసరాలకు అమ్మేస్తున్నారు. మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఉద్దెమర్రి సర్వే నంబర్ 96లో 'శిల్పా ఇన్ఫ్రా టెక్' సంస్థ నిర్వహిస్తున్న 'విల్లింగ్ ఉడ్స్' ప్రాజెక్టు భారీ అక్రమ లే అవుట్ చేసింది. అయితే దీనికి అవసరమైన ప్రక్రియలేవీ చేయడం లేదు. కన్వర్షన్ చేయించకుండానే లే అవుట్ వేస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇలాంటి శిల్పా వెంచర్ కు ఎలాంటి అనుమతులు లేవని, వాటికి సంబంధించిన వారికి నోటీసులు కూడా ఇచ్చామని, ఇలాంటి చోట్ల ప్లాట్లను కొనుగోలు చేసిన వారికి ఇబ్బందులు తప్పవని మున్సిపాలిటీ అధికారులు చెబుతున్నారు.

**కౌన్సిలర్ల ఫిర్యాదులను లెక్క చేయని అధికారులు**

ఉద్దెమర్రి లో సర్వే నంబర్ 96లో 'శిల్పా ఇన్ఫ్రా టెక్' సంస్థ నిర్వహిస్తున్న 'విల్లింగ్ ఉడ్స్' ప్రాజెక్టుపై అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన స్థానిక కౌన్సిలర్ లు స్వయంగా మున్సిపల్ కమిషనర్ పవన్ కుమార్ కు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయింది. అధికార పార్టీ ప్రజా ప్రతినిధులే స్వయంగా రంగంలోకి దిగి అక్రమాలను ఎత్తిచూపుతున్నా, టౌన్ ప్లానింగ్ అధికారులు విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**నిమ్మకు నీరెత్తినట్లు..**

అక్రమ లే అవుట్లు యజమానులకు కాసుల పంట కురుస్తోంటే ప్రభుత్వ ఖజానాకు భారీగా గండిపడుతోంది. వాటిని కొన్న సామాన్యులకు ప్రభుత్వ యంత్రాంగం నిబంధనల పేరుతో చుక్కలు చూపిస్తోంది. అధికారులు సదరు లే అవుట్ వేసే దశలో కానీ, వాటిని అమ్మేటపుడు కానీ నిబంధనల ఉల్లంఘన జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. ఆ తర్వాత ప్లాట్లు కొనుక్కున్న సామాన్యుడి మీద మాత్రం నిబంధనల కత్తి దూస్తున్నారు. వీటిని కట్టడి చేయాల్సిన మున్సిపాలిటీ అధికారులు మామూళ్ల మత్తులో జోగుతుంటే నిబద్ధతతో పనిచేసే కొంతమంది అధికారులపై రాజకీయ పరపతిని ఉపయోగిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. తనిఖీ చేయాల్సిన అధికారులు మాత్రం తమ దృష్టికి రాలేదనే జవాబుతో సరిపెడుతున్నారు. తిలాపాపం తలాపిడికెడు అన్నచందాన ఈ మొత్తం వ్యవహారంలో అక్రమ లే అవుట్లలకు సహకరిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు. ఇప్పటికైనా కలెక్టర్ ఈ అంశంపై దృష్టి సారించి క్షేత్ర స్థాయిలో వాటి అనుమతులను పరిశీలించాల్సి ఉంది. లేదంటే రూపాయి రూపాయి పోగేసుకుని ప్లాట్లు కొనుక్కునే ఎంతో మంది వీరి మాయలో చిక్కుకుని నష్టపోతూనే ఉంటారు.

**అధికార పార్టీ నేతల అండదండలు..**

అధికారాన్ని అడ్డుపెట్టుకొని కొంతమంది అధికార పార్టీ నాయకుల అడ్డగోలు అక్రమ వెంచర్లకు శ్రీకారం చుట్టారు. అధికారులను కూడా పనిచేయకుండా అడ్డుపడి బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆరోపణలున్నాయి. మున్సిపల్ ఎలాంటి అనుమతులు లేకుండా రోడ్లతో పాటు అక్రమ నిర్మాణాలు వంటి పనులు చేపట్టారు. మున్సిపల్ అనుమతితో నిర్మాణాలు చేపట్టాలన్నా, వెంచర్లు ఏర్పాటు చేయాలన్నా రెవెన్యూ అధికారుల అనుమతులు తప్పనిసరి. అలా కాకుండా అక్రమ వెంచర్ చుట్టూ నాలా కన్వెన్షన్ చేసుకోలేదు. ఎలాంటి అనుమతులు లేకుండా పనులు కొనసాగిస్తున్నా కూడా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తున్నది. ఈ వెంచర్ వ్యవహారం అంతా అధికార పార్టీ కీ చెందిన ఓ మంత్రి హస్తం ఉన్నట్లు ఆరోపణలున్నాయి.

**పడని అడ్డుకట్ట..**

మూడుచింతలపల్లి మున్సిపాలిటీలోని ఉద్దెమర్రి రెవెన్యూ సర్వే నంబర్ 96 లో ఈ అక్రమాల వెనుక ఉన్న బడా నేతలపైన చర్యలు తీసుకోకపోతే అవినీతి అక్రమాలు ఇలాగే కొనసాగే అవకాశం ఉందని అంటున్నారు. టౌన్ ప్లానింగ్ విభాగంపై పలు ఆరోపణలు వస్తున్నా అధికారులు మాత్రం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని, లక్షలాది రూపాయల ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతున్నా, అధికారులు మాత్రం తమకేం తెలియదనేలా వ్యవహరిస్తున్న తీరు మాత్రం అనుమానాలకు కేర్ ఆఫ్ అడ్రస్ గా నిలిచింది.

**అనుమతులు లేని వెంచర్**

అనుమతిలేని వెంచర్ పై చర్యలు తీసుకుంటామని చెప్పిన మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారి నోటీసులు కూడా జారీ చేసినట్లుగా వెల్లడిస్తున్నారు. అయితే రోజులు గడుస్తున్నా అధికారుల చర్యలు మాత్రం కానరాక పోవడం అనుమానాలకు తావిస్తోంది. మరో వైపు ప్లాట్ల అమ్మకాలకు రియల్టర్ ప్రయత్నాలు సాగిస్తుండం గమనార్హం. అక్రమ వెంచర్ నిర్మాణం విషయంపై కొద్ది రోజుల క్రితమే టౌన్ ప్లానింగ్ అధికారి వికాస్ దృష్టికి తీసుకెళ్లగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అక్రమ వెంచర్ చేస్తున్న యజమానులకు రెండు సార్లు నోటీసులు కూడా జారీ చేశామన్నారు. నోటీసుల గడువు ముగియడంతో చర్యలు తీసుకున్నారా...? అని అడగగా సమాధానం ఇవ్వలేదు. అక్రమ వెంచర్ ను టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ వెంచర్ ను తొలగిస్తారో లేదో వేచి చూడాలి.

# కళ్యాణ లక్ష్మి బి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ ఎమ్మెల్యే శ్రీ గణేష్

**- 25 కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేసిన చెక్కులు పంపిణీ -- సంక్షేమ పథకాలపై ఎమ్మెల్యే ప్రశంసలు**

**బోయిన్ పల్లి, ఏప్రిల్ 27. (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ ప్రాంతానికి చెందిన సికింద్రాబాద్ మండల పరిధిలోని 25 కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేసిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను సోమవారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ శ్రీగణేష్ తన క్యాంపు కార్యాలయంలో తహసీల్దార్‌తో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కుటుంబాలకు ఆర్థిక భరోసా అందించే ఈ పథకం అనేక కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపుతోందని అన్నారు. సంక్షేమ పథకాలు అర్హులందరికీ నేరుగా, వేగంగా చేరేలా చూడటం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఆడబిడ్డల వివాహ భారాన్ని తగ్గించడం, కుటుంబాలను ఆర్థికంగా బలపరచడం ఈ పథకాల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన



తర్వాత చెక్కుల మంజూరు ప్రక్రియ వేగవంతమైందని పేర్కొంటూ, లబ్ధిదారులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, స్థానిక నాయకులు, లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# గోమాతకు ప్రత్యేక గౌరవం దక్కాలి

**- ప్రభుత్వం గోవధ నిషేధ చట్టాన్ని పక్కాగా అమలు చేయాలి**

**- గోశాలలకు ప్రత్యేక నిధులు కేటాయించాలి**



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి):** హైందవ సమాజం తల్లిగా భావించే గోమాతకు ప్రత్యేక గౌరవం దక్కాల్సిన అవసరం ఉందని వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం, సిద్ధిపేట జిల్లా. పీఠాధిపతులు, విశ్వబ్రహ్మ శ్రీ వీరధర్మజ స్వామి, బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి గోశాల ప్రధాన కార్యదర్శి బోనకుర్తి విఠల్ పేర్కొన్నారు. సోమవారం గో సమ్మాన్ ఆహ్వాన అభియాన్ పిలుపు మేరకు బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి గోశాల ఆధ్వర్యంలో శేర్లింగంపల్లి డిప్యూటీ కలెక్టర్ మహిపాల్ రెడ్డికి గోమాతలతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయస్థాయిలో గోమాత ను రక్షించేందుకు గోవధ నిషేధం చట్టం ఉన్నప్పటికీ ఎక్కడ సక్రమంగా అమలు కావడం లేదన్నారు. ప్రభుత్వం నిర్బంధంగా గోవధ నిషేధం చట్టాన్ని అమలు చేయాలన్నారు. అంతేకాకుండా గోమాతకు ప్రత్యేక గౌరవాన్ని కల్పించాలన్నారు. దేశమంతటా గో సేవ సక్రమంగా సమానంగా జరిగేలా చూడాలన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయాల్లో ఆవు పేడ గోమూత్రం ప్రాముఖ్యతను వ్యవసాయ మరియు ఇతర ఉపయోగాలలో పెరిగేలా పరిశోధన కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. వ్యవసాయంలో రసాయన ఎరువులు నిరోధిస్తూ గో ఆధారిత వ్యవసాయం చేసేలా రైతులను ప్రోత్సహించాలన్నారు. అన్ని రాష్ట్రాల్లో గోశాలలకి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. గోవుల కోసం ప్రభుత్వం పశుగ్రాసాలను పెంచాలన్నారు. ప్రతి గ్రామంలో గోశాల ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. గుహతులకు పాల్పడే వారికి, గోవుల అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారికి జీవిత ఖైదు వంటి కఠినమైన శిక్షలను అమలు చేయాలన్నారు. గోశాలలకు స్థానిక పరిశ్రమల నుండి సిఎస్ఆర్ నిధులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పతంజలి యోగ సమితి హైదరాబాద్ పశ్చిమ జిల్లా యువ ప్రబారి పుట్ట వినయ్ గౌడ్, బీరంగూడ గోశాల రాజస్థానీ గేర్ మండలి సభ్యులు దీపక్, పరమేశ్వర్, బచనారాం, ఓం ప్రకాష్, రాకేష్, లక్ష్మణ్, చేతన్, కైలాస్ మీనా, ముఖేష్ పూరి, గోకుల్ సింగ్, రామావుతార్, శుక్లాలాల్ తదితరులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలి డివిజన్ లో ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవ దినోత్సవం

**-మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయి బాబా**



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి):** బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు బిఆర్ఎస్ జెండా ను ఎగురవేసిన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మరియు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా. కార్యక్రమంలో భాగంగా సాయిబాబా మాట్లాడుతూ...ఎత్తిన జెండాను దించకుండా పట్టుదల, నిబద్ధతతో ప్రయాణం చేసి ఎన్నో కుట్రలు, కుతంత్రాలను ఎదుర్కొని గమ్యాన్ని ముద్దాడిన ఉద్యమ వీరుడు కేసీఆర్ దశాబ్దాల స్వరాష్ట్ర పోరాటాలను గమ్యానికి చేర్చిన తెలంగాణ అస్తిత్వం బీఆర్ఎస్. పార్టీ శ్రేణులకు భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో రాగం జంగయ్య యాదవ్, రాగం హరి శంకర్ యాదవ్, దారుగుపల్లి నరేష్, అంజమ్మ, రమేష్ గౌడ్, నారాయణ, రాజు ముదిరాజ్, శామ్లెట్ శ్రీనివాస్ పరమేష్, అశోక్ యాదవ్, నారాయణ, అనిల్ సింగ్, మధు, ఖాదర్ ఖాన్, మక్ బూల్, వెంకట్ రెడ్డి, సురేష్, తహర్, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాతి ఆత్మగౌరవ ప్రతీక ఈ గులాబీ జెండా చంద్రశేఖర్ రెడ్డి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు

**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, ఉద్యమకారులు ప్రభాత్ నగర్ లో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి, జెండావిష్కరణ



చేసి విశ్వప్రేమ్ ఆధ్వర్యంలో జరిగిన హెల్త్ క్యాంపు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు తోటమహేష్ యాదవ్, నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, శివ ప్రకాష్, నాగలక్ష్మి, విశ్వప్రేమ్, నర్సిరెడ్డి, కడియం మోహన్ రాజ్, సుధాకర్, అజయ్, రామకృష్ణ, చిన్న యాదవ్, రవి యాదవ్, జలంధర్, పులి కిరణ్, ప్రశాంత్, చింటు, అఖిల్, గణేష్, శ్రీధర్, నాగరాజు, మహేష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

# కేబుల్ బ్రిడ్జ్ మీద ఫోర్ డేస్ బిఫోర్ జరిగిన రోడ్ యాక్సిడెంట్

## -మొహమ్మద్ అబ్దుల్ నవీద్ ను అరెస్టు చేసిన పోలీసులు



కేసులో ముద్దాయి అయినా మొహమ్మద్ అబ్దుల్ నవీద్ తండ్రి పేరు లేట్ అబ్దుల్ వహీద్ వయసు 44 ఇయర్స్ ఇతను ఐటీ బ్యాక్గ్రౌండ్ కలిగి డేటా సెంటర్ టెక్నీషియన్ వర్క్ చేస్తూ ఉంటారు ఇతను టోలిచౌకి ఎస్ ఏ కాలనీలో రెంట్ హౌస్ లో ఉంటున్నాడు. నిన్న రాత్రి ఊటీలో కస్టిలోకి తీసుకోవడం జరిగింది ఇతను కేబుల్ బ్రిడ్జ్ పై యాక్సిడెంట్ చేసిన తర్వాత సోషల్ మీడియాలో వచ్చిన వీడియోస్ ,న్యూస్ చూసి భయపడి అతని ఫ్యామిలీతో సహా అతనికి గల వేరే వెహికిల్ లో 19వ తారీకు ఉదయం బయలుదేరి మొదటగా జహంగీర్ దర్గాకు కొత్తూరు వెళ్లి అక్కడి నుంచి బెంగళూరు హైవే మీదుగా మైసూర్ వెళ్లి అక్కడ ఒక రోజు ఉండడం జరిగింది ఆ తర్వాత త్రీ డేస్ ఊటి వెళ్లి అక్కడ హోటల్లో ఉండడం జరిగింది ఇదిలా ఉండగా మనకు గల సమాచారం ద్వారా ఫోన్ ట్రాకింగ్ ద్వారా అతను ఊటీ లో ఉన్నాడని తెలిసి ఒక స్పెషల్ టీం తయారుచేసి అరెస్టు కోసం పంపడం జరిగింది,అతనిని నిన్న నైటు ఊటీ లో కస్టడీలోకి తీసుకొని ఈరోజు మాదాపూర్ పోలీస్టేషన్ తీసుకురావడం జరిగింది ఇతనిని అరెస్టు చేయడం జరిగింది. ఇట్టి ఆక్సిడెంట్ శ్యామ్ రాజ్ గోస చనిపోవడం జరిగింది.

# కనకమామిడి గ్రామంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నేతలు బీఆర్ఎస్‌లో చేరిక



**మొయినాబాద్ : ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి)**తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మొయినాబాద్ మండలంలోని కనకమామిడి గ్రామంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు, యువత, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జెండా ఆవిష్కరణ చేసి తెలంగాణ సాధనలో అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా రాజకీయంగా కీలక పరిణామం చోటుచేసుకుంది. బీజేపీ మరియు కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. రంగా రెడ్డి జిల్లా గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు గౌడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో యాలాల రాం రెడ్డి, పాల శ్రీనివాస్ యాదవ్, డాన్ శీను తదితరులు బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకుని అధికారికంగా పార్టీలో చేరారు. పార్టీలో చేరిన నాయకులకు బీఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. తెలంగాణ అభివృద్ధి, గ్రామాల పురోగతికి ముఖ్యమంత్రి నాయకత్వంలో జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు కొత్తగా చేరిన నాయకులు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రాజకీయ పార్టీ కాదు..ఒక విప్లవం

## గ్రామ కమిటీ అధ్యక్షుడు సంగుడం జంగయ్య,రాముల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

## బిఆర్ఎస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దేశాల జైపాల్



**కొత్తూర్ ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)** బిఆర్ఎస్ రాజకీయ పార్టీ కాదు..ఒక విప్లవమని బిఆర్ఎస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దేశాల జైపాల్ అన్నారు. సోమ వారం కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు సంగుడం జంగయ్య,రాముల ఆధ్వర్యంలో తెలుగు తల్లి చిత్రపటానికి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణలోని ప్రతి కార్యకర్త గుండెనిండా గులాబీజెండా కొలువై ఉన్నదని, మరోసారి ఈ జెండాలను ఊరూరా,వాడవాడలా ఎగరవేసి గ్రామాల్లో జెండా పండగ నిర్వహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వన్నం బాలరాజ్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేశాల భీమయ్య, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దామోదర్ రెడ్డి,బ్యాగరి రాజు,శేఖర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గులాబీ జెండా..తెలంగాణ ప్రజలకు కొండంత అండ

- -మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్
- -అలుపెరుగని పోరాటంతో రాష్ట్రాన్ని తెచ్చిన బిఆర్ఎస్ జండా
- -బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,ఎమ్మె సత్యనారాయణ
- -బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కోస్గి భవద్గీత శ్రీనివాస్,మండల అధ్యక్షుడు మెండే కృష్ణయ్య యాదవ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ
- -25 వసంతాల మైలురాయిని అధిగమించిన మహోజ్వల లాంగ్ మార్చ్

**కొత్తూర్ ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)** గులాబీ జెండా..తెలంగాణ ప్రజలకు కొండంత అండ అని మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,ఎమ్మె సత్యనారాయణ అన్నారు. 26వ తెలంగాణ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం కొత్తూరు మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కోస్గి భవద్గీత శ్రీనివాస్,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు



మెండే కృష్ణయ్య ఆధ్వర్యంలో కొత్తూరు మున్సిపాలిటీలో జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాబోయేది మళ్లీ టిఆర్ఎస్ ప్రభుత్వమే అని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు చేసింది ఏమీ లేదని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ పీర్లగూడెం మాధవి గోపాల్ గౌడ్, చంద్రకళ రాజేందర్ గౌడ్,బ్యాగరి ప్రసన్నలత యాదయ్య,మాజీ ఎంపిటిసి అనురాధ కృష్ణ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దేశాల జైపాల్, మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగగళ్ళ శివకుమార్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేశాల భీమయ్య, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి,వన్నం బాలరాజ్, కుమ్మరి వెంకటేష్,జోగు బాలరాజ్,కర్రోళ్ల లక్ష్మయ్య, వీరమోని శ్రీను ముదిరాజ్,సిటీ కేబుల్ వెంకటేష్,రవి నాయక్, తుప్పర రవీందర్,శ్రీను చారి, మాధవ రెడ్డి,కరాటే మాస్టర్ నరసింహ,రాఘవేందర్ యాదవ్,సాకలి సుధాకర్, శివరాజ్,ఆటో బాలు,జంగగళ్ళ ప్రవీణ్,నరేందర్,సురేష్ ,సంజీవ, తదితరులు పాల్గొన్నారు.

# దిల్‌సుఖ్ నగర్ లో ఘనంగా మయూర హాస్పిటల్స్ నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవం

- -ఆయుర్వేదం, ఆధునిక వైద్యం, ఏఐ టెక్నాలజీల కలయికతో మెరుగైన సేవలు
- -ఆరోగ్యకరమైన సమాజమే మా లక్ష్యం: మయూర హాస్పిటల్స్ ఎండీ. డాక్టర్ హను యెడ్లూరి



**ఎల్బీనగర్ ( ప్రజా జ్యోతి) ప్రతినిధి** దిల్‌సుఖ్‌నగర్ ఆధునిక వైద్య శాస్త్రానికి, ప్రాచీన ఆయుర్వేదానికి, అత్యాధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతను జోడించి వినూత్న రీతిలో వైద్య సేవలు అందిస్తున్న 'మయూర హాస్పిటల్స్' తమ నూతన బ్రాంచ్‌ను దిల్‌సుఖ్‌నగర్‌లో ఘనంగా ప్రారంభించింది. దిల్ సుఖ్ నగర్ లోని ఏషియన్ హాస్పిటల్ పక్కన ఉన్న దత్తసాయి అపార్ట్‌మెంట్స్ (ఫ్లాట్ నెం. 201)లో ఏర్పాటు చేసిన ఈ అత్యాధునిక ఆసుపత్రి.. ఆయుర్వేదం మరియు ఆధునిక వైద్య విధానాల మేలు కలయికతో రోగులకు సేవలందించేందుకు సిద్ధమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ హను యెడ్లూరి మాట్లాడుతూ ఆసుపత్రి పనితీరు మరియు లక్ష్యాలను వివరించారు. గత మూడు సంవత్సరాలుగా మయూర హాస్పిటల్స్ ద్వారా మోడ్రన్ సైన్స్, ఆయుర్వేదం మరియు ఏఐల టెక్నాలజీలను కలిపి వైద్యం అందిస్తున్నామని, దిల్‌సుఖ్‌నగర్‌లో ప్రారంభించినది తమ రెండవ బ్రాంచ్ అని ఆయన తెలిపారు. షుగర్, బీపీ, థైరాయిడ్, పీసీఓఎస్, గుండె మరియు కిడ్నీ సమస్యల వంటి మెటబాలిక్ వ్యాధులను పూర్తిగా రివర్స్ చేయడం(నయం చేయడం) తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. స్మార్ట్ వాచెస్ లేదా స్మార్ట్ రింగ్స్ ద్వారా రోగుల ఆరోగ్యాన్ని 24 గంటల పాటు మానిటర్ చేస్తామని, తద్వారా గ్లూకోజ్ లెవెల్స్, బ్లడ్ ప్రెషర్, బాడీ కంపోజిషన్, కొలెస్ట్రాల్ వంటివి ఎప్పటికప్పుడు ట్రాక్ చేసి, అలర్ట్ సిస్టమ్ ద్వారా రోగులను అప్రమత్తం చేస్తామని డాక్టర్ హను వివరించారు. "జీవితాంతం దోసెళ్ల కొద్దీ మందులు ఎందుకు మింగాలి?" అని ప్రశ్నిస్తూ తాము ఈ ప్రయాణం మొదలుపెట్టామని ఆయన అన్నారు. వ్యాధి ముదరకముందే వచ్చే డిజార్డర్ దశలోనే దాన్ని గుర్తించి, ఆహార నియమాలు (ఫాస్టింగ్, లో-గ్లైసెమిక్ ఇండెక్స్ ఫుడ్) మరియు ఆయుర్వేద థెరపీల ద్వారా మందుల వాడకాన్ని తగ్గిస్తున్నామని చెప్పారు. కేవలం అంచనాలతో కాకుండా, ల్యాబ్ టెస్టులు చేసి, ప్యాంక్రియాస్ పనితీరును బట్టి ఏ రోగికి ఎలాంటి ఆహారం కావాలో డేటా ఆధారంగా నిర్ధారించి చికిత్స అందిస్తామన్నారు. గత మూడేళ్లలో 18,000 మందికి పైగా మెటబాలిక్ సమస్యలు ఉన్న రోగులకు విజయవంతంగా చికిత్స అందించినట్లు ఆయన వెల్లడించారు. అలాగే, కీళ్ల నొప్పులు, వెన్ను నొప్పి వంటి మొబిలిటీ సమస్యలకు ఎటువంటి సర్జరీలు, సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా ఆయుర్వేద థెరపీలు, లైఫ్ స్టైల్ మార్పుల ద్వారా పూర్తి ఉపశమనం కలిగిస్తున్నామని తెలిపారు. లక్షలు ఖర్చయ్యే బైపాస్ సర్జరీలు, డయాలసిస్ స్థాయికి వ్యాధి ముదరకుండా ముందుగానే ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నదే తమ ఉద్దేశ్యమన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి నెలా 3 నుంచి 4 బ్రాంచ్‌లను ప్రారంభించి సేవలను మరింత విస్తరిస్తామని ఆయన పేర్కొన్నారు. ఆరోగ్య సమస్యలు, కన్సల్టేషన్ తదితర వివరాల కోసం ఫోన్ నంబర్లు 89770 30642, 91050 56999 లను సంప్రదించాలని ఆసుపత్రి వర్గాలు సూచించాయి.

# గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలి

- -కొత్తూరు హిందూ సంఘాల నాయకులు
- -ఎమ్మార్వో,ఎంపీవోకు వినతి పత్రం అందజేసిన హిందూ సంఘాలు
- -పాడి పంటలకే కాదు సృష్టి సమతుల్యత కూడా గోవు ఆధారం



**కొత్తూర్ ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)** గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని గోసండే కార్యక్రమంలో భాగంగా కొత్తూరు హిందూ సంఘాల నాయకులు ఎమ్మార్వో కార్యాలయంలో అలాగే ఎంపీఓకు వినతి పత్రాన్ని కొత్తూరు హిందూ సంఘాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారతదేశంలో గోవుకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది ఒక మనిషి పొద్దున లేచినప్పటి నుండి తన రోజు ముగిసే వరకు గోవు ఆధారిత ఉత్పత్తులతో తన జీవనాన్ని కొనసాగించడం, అదే గోవు ఆధారంతో వ్యవసాయం, పాల పరిశ్రమలు మరియు పౌష్టికాహార ఉత్పత్తులలో కీలక పాత్ర పోషిస్తుంది గోమాతగా పూజించడం హిందూ ధర్మంలో భాగం గోమాతను హిందూ పురాణాలలో కామదేనువుగా వివరించడం జరిగింది గోమాత సకల దేవతలను తన శరీరంలో ఆశ్రమం కల్పించి గోవును పూజించిన ప్రతి ఒక్కరికి తన ఆశీస్సులు అందజేస్తుంది అటువంటి గోమాతను విదర్మీయులు చంపుతూ గోమాంసం భుజిస్తు హిందూ సంస్కృతి సంప్రదాయాలను హేళన చేస్తున్నారు. భారతదేశంలో పుట్టిన ప్రతి హిందూ పౌరుడు గోవును అమ్మగా భావించి గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించే వరకు ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు శివకుమార్ చారి,అరవింద్ మీర్జా,సందీప్ సింగ్,మార్వాడీ సంఘం నాయకులు కాలురం,పవన్,రింగు,మూలారం,కాలు శర్మ, భీవ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ ను కలిసిన చిర్రా రవీందర్ యాదవ్

**బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం సందర్బంగా శుభాకాంక్షలు తెలిపిన ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్**

**చిర్రా రవీందర్ యాదవ్ ను ప్రత్యేకంగా అభినందించిన కెసిఆర్**

**తెలంగాణ భవన్ లో పార్టీ సమావేశంకు హాజరు అయ్యేందుకు వచ్చిన కెసిఆర్**

**రవీందర్ యాదవ్ ను ప్రత్యేకంగా అభినందించిన కెసిఆర్**



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి):** గులాబీ దళపతి,మాజీ సీఎం కెసిఆర్ ను శేరిలింగంపల్లి ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ కలిశారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం సందర్భంగా ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేకంగా కలిసిన చిర్రా రవీందర్ యాదవ్ ను కెసిఆర్ అభినందించారు. సోమవారం నంది నగర్ లోని ఆయన నివాసంకు వచ్చిన కెసిఆర్ ని చిర్రా రవీందర్ యాదవ్ కలిశారు. బీఆర్ఎస్ పార్టీ సమావేశంకు హాజరు అయ్యేందుకు వెళ్తుండగా కొద్ది సేపు కెసిఆర్ తో మాట్లాడారు. సమావేశంకు ముందు కలిసిన చిర్రా రవీందర్ యాదవ్ ను కెసిఆర్ భుజం తట్టారు. రవీందర్ యాదవ్ చేస్తున్న పార్టీ కార్యక్రమాలపై కెసిఆర్ హర్షం వ్యక్తం చేశారు. అనంతరం చిర్రా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణలో రాబోయే బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అని వెల్లడించారు. కెసిఆర్ ను ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో గ్రేటర్ హైదరాబాద్ లో గులాబీ జెండాను ఎగర వేస్తాం అని ధీమా వ్యక్తం చేశారు.

# నాగర్ కుంట గ్రామంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- రైతును రాజును చేసింది కేసిఆర్**

**- బిఆర్ఎస్ తోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యం**

**- నాగర్ కుంట సర్పంచ్ పాలమాకుల మల్లయ్య**



**షాబాద్ : ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి )** షాబాద్ మండల కేంద్రంలోని నాగర్ కుంట గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. బిఆర్ఎస్ తోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని నాగర్కుంట సర్పంచ్ పాలమాకుల మల్లయ్య ఉపసర్పంచ్, బుగరాములు అన్నారు . అనంతరం గ్రామంలో బిఆర్ఎస్ జెండా, పార్టీ నాయకులతో కలిసి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బిఆర్ఎస్ ప్రభుత్వం ల తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు వేసవి సమయంలో ఎలాంటి తాగునీటి సమస్య రాకుండా మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పథకాలతో రాష్ట్రంలో శాశ్వత త్రాగునీటి సమస్య పరిష్కరించిన మహానేత కేసిఆర్ అని గుర్తు చేశారు .రైతులకు రైతు బంధు పథకం ద్వారా రైతులను రాజును చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వంకే సాధ్యమైంది అన్నారు. రైతులకు నిరంతరం వ్యవసాయానికి విద్యుత్ అందించారని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బుగ్గరాములు, పార్టీ నాయకులు చేరిగూడెం వెంకటయ్య, పాలమాకుల మాసయ్య, వెంకటయ్య గౌడ్, నర్సింలు గౌడ్, లక్ష్మణ్, మహేందర్ గౌడ్, శ్రీకాంత్, వాడు సభ్యులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చేగూర్ గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- పాల్గొన్న మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విఠల్ ముదిరాజ్**




**కొత్తూర్ ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జెండావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు రవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విఠల్ ముదిరాజ్ హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మామిళ్ల విఠల్ ముదిరాజ్ మాట్లాడుతూ..తెలంగాణ సాధన కోసం జరిగిన ఉద్యమాల త్యాగాలను గుర్తు చేసుకుంటూ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఆవిర్భావం ప్రజల ఆకాంక్షల ఫలితమని, రాష్ట్ర పురోగతికి అందరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకుడు బంటారం మల్లేష్ గౌడ్,వార్డు సభ్యులు పబ్బే శేఖర్,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎర్రోళ్ల నరసింహ, వడ్ల శ్రీనివాస్ చారి, ఏ శివ, పెట్రోల్ బంక్ రమేష్, మంగలి చంద్రమౌళి, ఎస్ శేఖర్ గౌడ్, మరికల్ పాండు, గారెలు జంగయ్య, ఆర్ కార్తీక్ గౌడ్, మరికల్ నరేష్ గౌడ్, మల్లాపూర్ సుమన్, శ్రీను యాదవ్, బి వెంకటేష్ గౌడ్, గారెల రాజశేఖర్, మరికల్ అంజి గౌడ్, గోస్తి రవి, గారెల రాజు, మైనార్టీ నాయకుడు కాజా, నల్లగా కార్తీక్ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో జరగగా పార్టీ శ్రేణులు రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని సంకల్పం వ్యక్తం చేశారు.

# బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు పిల్లి నాగరాజు ఆధ్వర్యంలో 26వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఉప్పల ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు, బీఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉప్పల్ కమాన్ వి టీ రోడ్ వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు పిల్లి నాగరాజు పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు అలాగే మల్కాజ్గిరి బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శులు, ఉద్యమకారులు, కార్యకర్తలు మరియు పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు



# గ్రామ అభివృద్ధికి పూర్తి సహకారం

**సిద్దాపూర్ సర్పంచ్ బాసు నాయక్**

**నూతన మూడు బోరు మోటర్ ఏర్పాటు**

**సర్పంచ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు**



**కొత్తూర్ ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)** గ్రామ అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని సిద్దాపూర్ సర్పంచ్ బాసు నాయక్ అన్నారు. కొత్తూరు మండలంలోని సిద్దాపూర్ లో జిపి నిధుల నుండి నూతన మూడు బోరు మోటార్లను సర్పంచ్ బాసు నాయక్ ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవిని దృష్టిలో ఉంచుకొని నీటి సమస్య ఉండొద్దని ఉద్దేశంతో బోరు మోటర్ ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ వాసు నాయక్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, గ్రామ సెక్రెటరీ కాజా బేగం, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల రేషన్ బియ్యం పక్కదారిపై కలెక్టర్‌కు పిర్యాదు

**- జాలపల్లిలో రేషన్ బియ్యం అక్రమ రవాణా కలకలం**

**- డీలర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులకు గ్రామస్తుల ఫిర్యాదు**



**తలకొండపల్లి, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని జాలపల్లి గ్రామంలో రేషన్ డీలర్ పాల్పడుతున్న అక్రమాలపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పేదలకు అందాల్సిన రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్న డీలర్ 'నాగులపల్లి వసంత'పై చర్యలు తీసుకోవాలని కోరుతూ..జాలపల్లి గ్రామ సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో గ్రామస్థులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఐఏఎస్, రంగారెడ్డి జిల్లా సివిల్ సప్లై అధికారి (డిసిఎస్ఓ) కె. వనజత, కందుకూరు ఆర్డీఓ ఎన్. జగదీశ్వర్ రెడ్డీలతో పాటు తలకొండపల్లి తహశీల్దారు రమేష్ కుమార్‌లకు ఫిర్యాదు పత్రాలను అందజేశారు. గత గురువారం ఏప్రిల్ 23న రేషన్ డీలర్, 'అశోక్ లేలాండ్' వాహనం (నెంబర్: టూ 10 జణ 1744) ద్వారా సుమారు 21 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని ప్లాస్టిక్ బస్తాలలో అక్రమంగా తరలిస్తుండగా గ్రామస్తులు పట్టుకున్నారు. దీనిపై అప్పట్లోనే స్థానిక అధికారులకు ఫిర్యాదు చేశారు. గత కొంతకాలంగా డీలర్ ఇలాగే అక్రమాలకు పాల్పడుతున్నారని, ప్రభుత్వం పేదల కోసం సరఫరా చేస్తున్న బియ్యాన్ని దారి మళ్లించి సొమ్ము చేసుకుంటున్నారని గ్రామస్తులు తీవ్ర ఆరోపణలు చేశారు. డీలర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరారు. అక్రమాలకు పాల్పడుతున్న సదరు డీలర్‌ను వెంటనే తొలగించి, గ్రామానికి కొత్త డీలర్‌ను నియమించాలని వారు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జాలపల్లి గ్రామ సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్, ఉప సర్పంచ్ ఇంద్రాకంటి శ్రీశైలం గౌడ్, వార్డు సభ్యులు జగదీష్ గౌడ్, రాఘవేంద్ర, శోభ అశోక్, తిరుపతి, గోవర్ధన్, అశోక్, మధుసూదన్ రెడ్డి, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



## మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

**-చైర్పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి**



**శామీర్ పేట్, ఏప్రిల్ 27, (ప్రజాజ్యోతి)** మున్సిపాలిటీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు అలియాబాద్ మున్సిపాలిటీ చైర్పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం మజీద్ పూర్ లోని 10,11 వార్డులలో మున్సిపల్ జనరల్ నిధులు రూ. 10,లక్షల తో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అలియాబాద్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే సంకల్పంతోనే ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ చంద్రశేఖర్, వార్డు కౌన్సిలర్ లు సమల జశ్వంత్ రెడ్డి, వనజ రెడ్డి, ఏఈఈ సనా షాహిన్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తక్షణ స్పందనతో ప్రజా సమస్యకు పరిష్కారం



**ఉప్పల్ ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి** రామంతపూర్ గాంధీనగర్ స్ట్రీట్ నెంబర్ 3 శ్రీరామ కాలనీ స్ట్రీట్ నెంబర్ 15లో మంచినీటిలో మురికినీళ్లు వస్తున్నాయని కాలనీవాసులు తెలియజేయగారామం తపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్ వెంటనే స్పందించారు సమస్య తీవ్రతను గుర్తించిన రఫీక్ వెంటనే వాటర్ వర్క్స్ అధికారులను సంఘటన స్థలానికి పిలిపించారుస్వయంగా అక్కడికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందేలామురికినీటి సమస్యకు తక్షణ పరిష్కారం చూపడంతో పాటుశాశ్వత పరిష్కారం చేప ట్టాలని అధికారులను ఆదేశించారుప్రజా సమస్యలపై అప్రమత్తంగా స్పందిస్తూ ప్రల ఆరోగ్యం కాపాడటంలో ముందుండే నాయకత్వం మొహమ్మద్ రఫీక్ ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ అధికారులు రవీందర్ లైన్ మెన్ రహమత్ గాంధీనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు లింగం చోటు బాయ్ ఇంతియాజ్ ఖాన్ కృష్ణ అరవింద్ నరేష్ తదితరులు పాల్గొన్నారు

## మాజీ జెడ్పిటిసి అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ లోకి భారీ చేరికలు

**వార్డు సభ్యులతో సహా పదిమంది బారాసలోకి**



**షాబాద్: ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి )** మల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన వార్డు సభ్యులు మల్లేష్ తో పాటు పదిమంది వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు బారాసలో చేరారు. మాజీ జెడ్పిటిసి అవినాష్ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ ప్రభుత్వం మాటకారి ప్రభుత్వమని చేతగాని ప్రభుత్వమని అవినాష్ రెడ్డి విమర్శించారు. ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి పేదలతో ఆటలాడుకుంటుందని కోపగించారు. పేరుకు మాత్రమే అంటున్నారు. ఊరికి ఐదు ఆరు ఇల్లు ఇచ్చి ప్రతి ఇంటిని ఒక రోజు ప్రారంభిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వము తమకు ఏమాత్రం న్యాయం చేయడం లేదు అందుకే బారాసలోకి చేరుతున్నట్లు వారి తెలిపారు మల్లారెడ్డి గూడస నాయకులు గణేష్ ఆధ్వర్యంలో పనిచేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ గౌడ రవీందర్ గౌడ్ సంజీవ కుమార్ గణేష్ వెంకటయ్య ఆంజనేయులు శ్రీకాంత్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జాతర విజయవంతం చేయాలి

**- కౌన్సిలర్ కరికే మీనాక్షి సత్యనారాయణ**

**- దేవుని ఎర్రవల్లిలో మహనీయుల జాతర వాల్‌పోస్టర్ ఆవిష్కరణ**

**చేవెళ్ల ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి):** ఈనెల 30 న నిర్వహించనున్న మహనీయుల జాతరను విజయవంతం చేయాలని 3 వ వార్డు కౌన్సిలర్ కరికె మీనాక్షి సత్యనారాయణ కోరారు. మున్సిపల్ పరిధిలోని దేవుని ఎర్రవల్లి 3 వ వార్డులో ఆమె ఆధ్వర్యంలో మహనీయుల జాతరకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భావితరాలకు మహనీయుల చరిత్ర, సేవలను తెలియజేయడమే జాతర ఉద్దేశమన్నారు. సమాజానికి ఆదర్శంగా నిలిచిన మహనీయుల స్ఫూర్తిని యువతకు చేరవేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రజలంతా పెద్ద సంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సామ విఠల్‌రెడ్డి, పతి సత్యనారాయణ, హరిజన్ రామకృష్ణ, హరిజన్ రమేష్, కరికె గోపాల్‌రెడ్డి, బస్తేపురం శ్రీశైలం, మహిపాల్, ఈశ్వర్‌జీ, ఎదిరె రాములు, కరికె శ్రీనివాస్, మాణిక్యం, సోమయ్య,



చాకలి పాండు, చాకలి కుమార్, ఆనంద్‌రెడ్డి, కమిటీ వైస్‌చైర్మన్ మాచన్‌పల్లి రామస్వామి, కోశాధికారి ఏర్పుల మల్లేష్, చేవెళ్ల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్, కమిటీ సభ్యులు బ్యాగరి ప్రభాకర్, మల్లెపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జనాభా లెక్కల స్వీయ గణన లో పాల్గొనండి

**- ఎంఎంసి కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి**

**ఉప్పల్ ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి** జనాభా లెక్కల ప్రక్రియలో భాగంగా స్వీయ గణన ప్రక్రియను ప్రభుత్వం ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి తెలిపారు. ఈ విధానం ద్వారా కుటుంబ సభ్యులు తమ ఇంటి వివరాలను స్వయంగా ఆన్‌లైన్ లో నమోదు చేసుకునే అవకాశం కల్పించబడిందన్నారు ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు ప్రజలు అధికారిక వెబ్‌సైట్ ప్ట్రజూ://ంవ.ఎవఅంబం.స్త్రశీజ.ఱఅ ద్వారా స్వీయ గణన పూర్తి చేసుకోవచ్చని సూచించారు. ఇందుకోసం మొబైల్ నంబర్ ద్వారా లాగిన్ అయి, ఓటిపి ధృవీకరణ అనంతరం కుటుంబ వివరాలు నమోదు చేయాల్సి ఉంటుందని వివరించారు. నమోదు అనంతరం ఒక ప్రత్యేక నంబర్ జనరేట్ అవుతుందనీ తెలిపారు. ఈ ప్రత్యేక నంబర్ ను మన ఇంటికి వచ్చే జనగణన అధికారికి చూపించాలన్నారు. స్వీయ గణన ద్వారా సమయం ఆదా అవడంతో పాటు జనాభా లెక్కల ప్రక్రియ మరింత పార దర్శకంగా సాగుతుందని తెలిపారు ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని వినియోగించుకుని, జనాభా లెక్కల స్వీయ గణన ప్రక్రియలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ స్వీయ జన గణనలో ఎంఎంసి కమిషనర్ గారు కుటుంబ వివరాలు నమోదు చేసుకున్నారు. అలాగే ఉన్నతాధికారులు తమ కుటుంబ వివరాలు నమోదు చేసుకున్నారు. ఎంఎంసిలోని ప్రతి అధికారి ఉద్యోగి ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కమిషన్ ఆదేశాలు జారీ చేశారు.



# ఆదిభట్లలో కన్నుల పండుగగా బీరప్ప కామరాతిదేవి కళ్యాణం...

**కళ్యాణం లో పాల్గొన్న ఎమ్మెల్యే రంగారెడ్డి సంతోషం వ్యక్తం**

**భక్తిశ్రద్ధలతో బీరప్ప స్వామికి బోనాలు సమర్పించిన మహిళలు**

**కుర్మ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా స్వామివారి కల్యాణం**



**ఇబ్రహీంపట్నం 27 ఏప్రిల్ ప్రజాజ్యోతి:** ఆదిభట్ల గ్రామంలో కుర్మ సంఘం ఆధ్వర్యంలో భక్తి శ్రద్దలతో, వైభవంగా నిర్వహించిన అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామి కామరాతిదేవి కళ్యాణం వైభవంగా కన్నుల పండుగగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీర్వాదాలు పొందడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ... కుర్మ సంఘం సభ్యులు అత్యంత వైభవంగా నిర్వహించిన బీరప్ప కామరాతి కళ్యాణంలో పాల్గొనడం తనకెంతో సంతోషంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు. కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించినందుకు కురుమ సంఘం సభ్యులను, ఎమ్మెల్యే రంగారెడ్డి అభినందించారు. నియోజకవర్గ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా వర్ధిల్లాలని ఆ యొక్క బీరప్ప కామరాతి దేవిని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కుర్మ సంఘం సభ్యులు ఎమ్మెల్యే రంగారెడ్డికి జ్ఞాపికను అందజేశారు.

**మూడు రోజుల బీరప్ప పండుగ.....**

జిహెచ్ఎంసి పార్టీ శంషాబాద్ జోన్ ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని ఆదిభట్ల గ్రామంలో 11 సంవత్సరాల తర్వాత కుర్మ సంఘం ఆధ్వర్యంలో ఎంతో అంగరంగ వైభవంగా బీరప్ప కామరాతి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. గత మూడు రోజులుగా నిర్వహించిన కార్యక్రమాలు...

శనివారం బీరప్ప స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఆదివారం భక్తులు భక్తిశ్రద్ధలతో బీరప్ప స్వామికి బోనాలు సమర్పించారు. సోమవారం కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. స్వామివారి కల్యాణ మహోత్సవానికి వచ్చిన బంధుమిత్రులతో గ్రామస్తులు సంతోషంగా బీరప్ప పండుగను జరుపుకున్నారు.

**బీరప్ప స్వామి కళ్యాణంలో కిక్కిరిసిన జనం....**

ఆదిభట్ల మున్సిపాలిటీలో జరిగిన శ్రీ బీరప్పస్వామి కామరాతిదేవి కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఈ వేడుకకు సమీప గ్రామాలు, పట్టణాల నుంచి భారీగా భక్తులు తరలివచ్చారు. సంప్రదాయ పూజలు, కార్యక్రమాలు భక్తులను ఆకర్షించాయి. అనంతరం బంధుమిత్రులందరికీ విందు భోజనాలు ఏర్పాటు చేశారు. స్వామివారి కళ్యాణాన్ని వీక్షించిన ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

ఈ యొక్క కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఏఎంసీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, డిసిసిబి మాజీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ మరి నిరంజన్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్లు పాండురంగారెడ్డి, జమ్మ శ్రీశైలం, మాజీ జెడ్పిటిసి మహిపాల్, ఐలయ్య, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈసీ శేఖర్ మామ, పైల్ల శ్రీనివాస్ రెడ్డి, కొత్తకుర్మ శివకుమార్, బాలం యాదగిరి, జమ్మ రాజు, స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఒగ్గు కళాకారులు, గ్రామస్తులు పలు గ్రామాల నుండి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లాలో పెట్రోల్ డీజిల్ కొరత లేదు.!

**జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి వెల్లడి..**

**క్షేత్రస్థాయిలో సమీక్ష నిర్వహిస్తున్న అధికారులు**

**వినియోగదారులు కృత్రిమ కొరతకు సృష్టించవద్దు**



**ఇబ్రహీంపట్నం 27 ఏప్రిల్ ప్రజాజ్యోతి:** జిల్లాలో పెట్రోల్ డీజిల్ కు ఎలాంటి కొరత లేదని ప్రజలకు నమ్మకం కలిగించాలని, రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి సేల్స్ ఆఫీసర్లకు సూచించారు. సోమవారం రంగారెడ్డి జిల్లాలో కొన్ని పెట్రోల్ బంకుల లో పెట్రోల్ డీజిల్ కొరత ఉన్నటువంటి పరిస్థితిపై జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, జిల్లా ఎనర్జీ మానిటరింగ్ కమిటీ సభ్యులతో ఆయిల్ కంపెనీ సేల్స్ ఆఫీసర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులతో పాటు పెట్రోల్ బంక్ డీలర్స్ తో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ఆయిల్ కంపెనీ సేల్స్ ఆఫీసర్లు పెట్రోల్ బంక్ డీలర్లను ఎక్కువ మొత్తంలో కొద్దిమంది వినియోగదారులకు అమ్మకాలు జరపకుండా చూడాలని, అదేవిధంగా అందరు వినియోగదారులు సాధారణ పద్ధతిలోని రోజువారి కొనుగోలు జరపాలని, ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేసి ప్రమాదాలకు కారణం కారాదని తెలుపుతూ, ఈ విషయాన్ని కంపెనీ ప్రతినిధులతో పాటు, టెలి కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అధికారులు కూడా సాధారణ ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. క్షేత్రస్థాయిలో సమీక్ష నిర్వహిస్తున్న అధికారులు పరిస్థితి కొంత మెరుగుపడాలంటే కంపెనీలు సరఫరా పెంచడంతో పాటు పెట్రోల్ బంకుల్లో ఒక్క వినియోగదారునికి అధిక మొత్తంలో అమ్మకాలు జరపడం ఆపాలని అదేవిధంగా వినియోగదారులు కూడా అనవసరంగా కొనుగోలు చేసి కృత్రిమ కొరతకు కారణం కారాదని ఆయన తెలిపారు. ఆయిల్ కంపెనీ ప్రతినిధులు, సేల్స్ ఆఫీసర్లు మాట్లాడుతూ... ప్రజలు అనవసర భయాందోళనలకు గురై ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేయడం వలన



కృత్రిమ కొరత ఏర్పడిందని తెలిపారు. అదేవిధంగా పెట్రోల్ బంకులు యజమానులు సమీక్షలో భాగంగా మాట్లాడుతూ... ఆయిల్ కంపెనీలు కొంత సరఫరాను పెంచితే ఎలాంటి ఇబ్బంది ఉండదని తెలిపారు.

# ప్రైమరీ హెల్త్ సెంటర్ ను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



**మేడ్చల్, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి సోమవారం మేడ్చల్ పట్టణంలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి, వైద్య సేవలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడతూ ప్రతిరోజూ ఆసుపత్రికి వస్తున్న రోగుల సంఖ్య గురించి అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు, మెడిసిన్ స్టోరేజ్ ఏరియాను తనిఖీ చేసిన కలెక్టర్, అక్కడ ఉన్న మందుల నిల్వలను పరిశీలించారు. ముఖ్యంగా ట్యాబ్లెట్ల ఎక్స్‌పైరీ డేట్లను (గడువు ముగిసే తేదీలను) స్వయంగా తనిఖీ చేసి, నాణ్యమైన మందులు మాత్రమే పంపిణీ చేయాలని స్పష్టం చేశారు, ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడి వారికి కావాల్సిన వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. రోగులకు మరియు సిబ్బందికి ఉపయోగపడే విధంగా అదనపు వాష్-రూమ్ సౌకర్యం కల్పించాలని సిబ్బంది కలెక్టర్‌ను కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్ ప్రతిపాదనలు పంపాలని, త్వరలోనే వాష్‌రూమ్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట డిప్యూటీ తహసీల్దార్ అనూష, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కుమార్, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# యూరియా తగ్గించండి.. లాభాలు పెంచండి!

**- వ్యవసాయ శాస్త్రవేత్తలు డా. బద్రు, కిరణ్ బాబు**

**- కందవాడలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం**



**చేవెళ్ల ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి):** రైతులు అధిక యూరియా వినియోగాన్ని తగ్గించి శాస్త్రీయ సాగు పద్ధతులను అవలంబిస్తే ఖర్చు తగ్గి లాభాలు పెరుగుతాయని శాస్త్రవేత్తలు సూచించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో, చేవెళ్ల వ్యవసాయ శాఖ సహకారంతో చేవెళ్ల మండలంలోని కందవాడ గ్రామంలో సోమవారం "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు డాక్టర్ బద్రు, డాక్టర్ కిరణ్‌బాబు రైతులకు పంటల సాగులో పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. తక్కువ యూరియా వాడకం, సాగు ఖర్చు తగ్గింపు, నేల ఆరోగ్య పరిరక్షణ, పంట మార్పిడి వంటి అంశాలపై వివరించారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటిస్తే దిగుబడులు మెరుగు పడటంతో పాటు రైతుల ఆదాయం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో హాజరై శాస్త్రవేత్తల సూచనలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త వ్యవసాయ సంచాలకులు సురేష్‌బాబు, మండల వ్యవసాయ అధికారి శంకర్ లాల్, మున్సిపల్ కౌన్సిలర్ సుచిత్ర బలవంత్‌రెడ్డి పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ నాయకులు సాయి జన్ శేకర్ ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఉప్పల్ ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి** బారాస పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ ఆధ్వర్యంలో సోమవారం నాచారం ప్రధాన రహదారిపై ఉదయ్ కుమార్ సినీ ఫ్లెక్స్ వద్ద జండా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి హాజరై జెండా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసిన సుమారు పదిమందిఉ ద్యమకారులన ుసన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది

## నాలుగున్నర కోట్ల గొంతుకలను ఏకం చేసిన గులాబీ జెండా పండుగ 26వ ఆవిర్భావ దినోత్సవం

**జక్కిడి రఘువీర్ రెడ్డి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు**



**ఎల్బీనగర్ ( ప్రజా జ్యోతి) ప్రతినిధి:** మన్సూరాబాద్ డివిజన్‌లో భారత రాష్ట్ర సమితి బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి ఆధ్వర్యంలో శ్రీరామ్ నగర్ కాలనీ చౌరస్తా వద్ద పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ ఆవిర్భావం వెనుక ఉన్న ఆశయాలు, లక్ష్యాలను స్మరించుకుంటూ, ప్రజా సేవలో బిఆర్ఎస్ పార్టీ పాత్రను మరింత బలపర్చాలని సీనియర్ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కలిసికట్టుగా కృషి చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు పోచబోయిన జగదీష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్రి వెంకన్న, రుద్ర యాదగిరి, పండుగ ప్రవీణ్, బాలరాజ్ గౌడ్ తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు



**మేడ్చల్, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి):** బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించారు. మేడ్చల్ పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ శ్రేణులు సోమవారం పార్టీ జెండాను ఎగురవేసి పార్టీ స్థాపన విషయాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటే ధ్యేయంగా కేసీఆర్ పార్టీ ని ఏర్పాటు చేశారని గుర్తు చేసుకున్నారు. పార్టీ స్థాపించిన నాటి నుండి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం ఎన్నో పోరాటాలు చేయడం జరిగిందని తెలిపారు. కెసిఆర్ పుణ్యమా అని వచ్చిన తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి అభివృద్ధి అడుగంటిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి చేయలేదని ఆగ్రామ్ వ్యక్త చేశారు. కార్యక్రమంలో మేడ్చల్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్, నాయకులు విష్ణు చారి, ప్రభాకర్, మెట్టు శ్రీకాంత్ రెడ్డి, మల్లికార్జున స్వామి, నడికొప్పు నాగరాజు, మాజీ కౌన్సిలర్ తుడుం గణేష్, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఆకిటి నవీన్ రెడ్డి, బి ఆర్ టి యు మేడ్చల్ జిల్లా నాయకుడు సంబు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ మండే మార్కెట్లో బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

**- ముఖ్య అతిథిగా నెర్ధం భాస్కర్ గౌడ్**



**ఉప్పల్ ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి** ఉప్పల్ నియోజకవర్గం లోని ఉప్పల్ మండే మార్కెట్లో ముఖ్య అతిథిగా నేర్ధం భాస్కర్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి ఉప్పల్ అసెంబ్లీ బీసీ జేఏసీ జండా ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా నెర్ధం భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ ఈ జెండా తెలంగాణ మూడున్నర కోట్ల ఆత్మ గౌరవాన్ని కాపాడి స్వరాష్ట్రాన్ని సాధించిన జెండాగా కెసిఆర్ నాయకత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథకాలను తెలంగాణ ప్రజల మెప్పుని పొందిన జండా అని అన్నారు ఈ కార్యక్రమంలో స్థానికంగా ఆటో అసోసియేషన్ అధ్యక్షుడు యాదగిరి రవి భాస్కర్ రెడ్డి మైసయ్య శేఖర్ రెడ్డి వెంకటేశ్వర్లు కవిత తదితరులు పాల్గొన్నారు

## చిలుకనగర్ చౌరస్తాలో టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు



**ఉప్పల్ ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి** చిలుకానగర్ ఎక్స్ రోడ్‌లో బీ. ఆర్. ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు జల్లి మోహన్ ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు అదేవిదంగా పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారుఈ కార్యక్రమంలో పార్టీ ఉద్యమ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలతో ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. పార్టీ స్థాపన లక్ష్యాలను గుర్తుచేసుకుంటూ నాయకులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు కొండల్ రెడ్డి వీ. బీ నరసింహ మాస శేఖర్, ఆకిటి బాల్రెడ్డి కైలాస్పతి శ్రీనివాస్, యడ్ల పర్మేష్, అశోక్ చారి ప్రతాప్ రెడ్డి, యాదగిరి పోచయ్య,బాణాల నారాయణ రెడ్డి,షఫీ,సకినాలా ప్రసాద్ రమేష్,నర్సింగ్ నేత,బాలేందర్, జిల్లా ప్రవీణ్ సుభద్ర,సత్యవతి, శారద తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మన గులాబీ జెండ

### - ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




**ఉప్పల్ ఏప్రిల్ 27 ప్రజాజ్యోతి** అలుపెరగని పోరాటంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన చారిత్రక జెండా సంక్షేమం అభివృద్ధి పథంలో తెలంగాణను దేశంలో అగ్రగామిగా నిలిపిన గౌరవ చిహ్నం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని,ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని మల్లాపూర్ బి ఆర్ ఎస్ పార్టీ డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తీగుళ్ల శ్రీనివాస్ గౌడ్ కుంటి కృష్ణ వాసుదేవ్ గౌడ్ ప్రవీణ్ శ్రీనివాస్ నెల్లుట్ల మల్లేష్ ఉస్మాన్ దయాకర్ రెడ్డి గణేష్ రాజేష్ రఘువరన్ కృష్ణ గౌడ్ శ్రవణ్ బి ఆర్ ఎస్ వి రిజ్వాన్ రాపోలు శ్రీనివాస్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## గంధం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుక



**ఉప్పల్ ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి** రామంతాపూర్ డివిజన్ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి పిలుపు మేరకు బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకను బిఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వరావు అద్వర్యం లో ఆవిర్భావ వేడుక నిర్వహించటం జరిగింది ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి పాల్వాయి మధుసూదన్ రెడ్డి, రామసహాయం శ్రీనివాస్ రెడ్డి కె ఎన్ చారి ,శంకర్ అన్న ,తుట్ నరసింహ శ్రీకాంత్ గౌడ్ మనీష్ గోల్డ్ శివ మోహన్ బాబు మల్లికార్జున్ కిట్టు ,ఆపిల్ శ్రీను, అలె రమేష్, మందపాటి శ్రీనివాస్ చేగురి శ్రీనివాస్ మహేందర్, సాగర్ ,రామచంద్ర చారి ,వెంకటేష్ చారి ,గోపిచారి, బాబురావు ,సమ్మద్, వంశీ, లడ్డు ,రఫిక్ మహిళా సోదరీ మణులు సంధ్య ,జానకి ,స్వప్నా రాధా ,లక్ష్మి ,మంజుల ,రేణుక ,భాగ్య ,సబితా తదితరులు పాల్గొన్నారు

# ప్రజల గుండెల్లో గులాబీ జెండా

### -ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం
### - ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ ( ప్రజా జ్యోతి) ప్రతినిధి** భారత్ రాష్ట్ర సమితి (భారస) పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎల్. బి. నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి లింగోజిగూడా డివిజన్ పరిధిలోని లిబర్టీ చౌరస్తా వద్ద తెరాస పార్టీ జెండా ఎగురవేశారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ స్థాపకులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు దూరదృష్టి,నాయకత్వం వల్ల తెలంగాణ రాష్ట్ర సాధన సాధ్యమైందని తెలిపారు. ప్రజల సంక్షేమం,రైతుల అభ్యున్నతి,అభివృద్ధి దిశగా భారస ప్రభుత్వం చేపట్టిన పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని,ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి,తిలక్ రావు,రాజశేఖరరెడ్డి,ఆడాల రమేష్,దయానంద్,రాకేష్ ఠాగూర్,జగన్నాధ్ రెడ్డి,నర్సింహా గుప్తా,భాస్కర్ గంగపుత్ర,ఇంద్రాజీ ,ఆశిష్,నాగేశ్వర్రావు,శ్రీధర్,ప్రకాష్,శ్రీకాంత్,చిత్రం సాయి,షఫీ,వెంకట్ రెడ్డి,రాజేందర్,ప్రసాద్, యశ్వం త్,రుద్ర శ్రీను,అనిల్,వెంకటేష్ గౌడ్,దిలీప్,అనూష,విజయ్ గౌడ్,దేవి,లక్ష్మి మరియు స్థానిక నాయకులు,కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ప్రజా సమస్యల సత్వర పరిష్కారం.!

### జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి
### ఫిర్యాదులపై సంబంధిత అధికారులకు ఆదేశాలు జారి
### స్వీయ జనగణన ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చు.!



**ఇబ్రహీంపట్నం 27 ఏప్రిల్ ప్రజాజ్యోతి:** సమీకృత జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 65 ఫిర్యాదులు అందాయని జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి తెలిపారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను హెచ్చరించారు. అనంతరం జనాభా గణన-2027 కార్యక్రమం ప్రారంభం పై జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ జనాభా గణన-2027 కార్యక్రమం ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లాలోని ప్రతి ఒక్కరు స్వీయ గణనలో పాల్గొని వారి యొక్క వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. స్వీయ గణన ఆన్ లైన్ పోర్టల్ (ంవ. ఎవఅంబం. స్త్రశీజ. ఱఅ) వెబ్ సైట్ ను సందర్శించి సెల్ఫ్ డిక్లరేషన్ ఐడి పొందాలని, ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు జరిగే గణన లో గుర్తించబడిన ఉద్యోగులు సర్వే నిమిత్తం ఇంటికి వచ్చినపుడు మీ ఐడి వివరాలు తెలియపరచాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా సెన్సస్ ఇంచార్జి అధికారి శిరీష పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి (రెవెన్యూ), కిరణ్మయి (లోకల్ బాడీస్) జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, సూపరింటెండెంట్లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వేను అడ్డుకున్న రైతులు.. వెనుదిరిగిన అధికారులు

### మెరుగైన పరిహారమిచ్చేదాకా భూములు సర్వే చేయొద్దు
### కలెక్టర్ నారాయణ రెడ్డికి వినతి అందజేసిన రైతులు
### సాగు భూములకు నష్టపరిహారం పెంచేలా కృషి :కలెక్టర్ నారాయణరెడ్డి





**యాచారం, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి):** తమ భూములకు మెరుగైన పరిహారం ఇచ్చే వం-కు భూముల సర్వేను అడ్డుకుంటామని మొండి గౌరెల్లి రైతులు చెప్పారు. ఓవైపు సర్వేను అడ్డుకుంటూనే మరోవైపు రైతులంతా కలిసి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి కి వినతి అందజేశారు. మొండి గౌరెల్లిలో ప్రభుత్వం టీజీఐఐసీ ద్వారా సేకరిస్తున్న భూసర్వేలో సాగు భూములకు నష్టపరిహారం పెంచాలని వినతిలో కోరారు. రైతులకు మెరుగైన పరిహారం ఇవ్వాలని లేదంటే భూములను సేద్యం చేసుకుని జీవనం కొనసాగిస్తున్న రైతాంగానికి నష్టం వాటిల్లుతుందని చెప్పారు. సర్వేనెంబర్ 19 లో సాగు చేస్తున్న భూములకు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి భూములను సాగుకు యోగ్యంగా మార్చుకున్నామని విన్నవించారు. ఈ క్రమంలో లక్షలు వెచ్చించి భూములలో బోర్లు వేసి వరి, పుదీనాతో పాటు తదితర పంటలను సాగు చేసుకుంటున్నామని వేడుకున్నారు. సాగు చేసుకుంటున్న భూములకు మెరుగైన పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సాగుకు యోగ్యంగా లేని భూములకు రూ. 30 లక్షలు, సాగుకు యోగ్యంగా ఉన్న భూములకు రూ. 30 లక్షలు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. మెరుగైన పరిహారం పొందేందుకు రైతులంతా ఎదురు చూస్తున్నారని ఇందుకు అనుగుణంగా అదనంగా రూ. 10 లక్షలు పెంచి ఇవ్వాలని రైతులు కోరారు. అప్పటివరకు భూములు సర్వే చేయొద్దని చెప్పడంతో అధికారులు గత్యంతరం లేక వెనుతిరిగి వెళ్ళిపోయారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ మాట్లాడుతూ.. భూములకు నష్టపరిహారం పెంచి ఇచ్చేందుకు కృషి చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండి మీది కృష్ణ, రైతులు ఎట్టి లక్ష్మయ్య, శ్రీనివాస్,సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# అల్వాల్‌లో బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా

### - ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు



**అల్వాల్, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)** ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు అల్వాల్ మీసేవ దగ్గర తెలుగు తల్లి విగ్రహం వద్ద భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) 26 ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని అల్వాల్ సర్కిల్ పరిధిలోని సేవ కూడలి వద్ద సోమవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు జెండా ఆవిష్కరణ చేసి, పార్టీ శ్రేణులతో కలిసి ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ అభివృద్ధికి బీఆర్ఎస్ పార్టీ చేసిన సేవలను గుర్తు చేశారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లిన పార్టీగా బీఆర్ఎస్ నిలిచిందని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన కొనసాగించగలిగేది బీఆర్ఎస్ మాత్రమేనని విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని పిలుపునిస్తూ, పార్టీ కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని నాయకులు సూచించారు. ఈ సందర్భంగా సేవ కూడలి పరిసరాల్లో పార్టీ జెండాలతో అలంకరణ చేసి, నినాదాలతో ప్రాంతం మార్మోగింది. ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి, అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్, నార్ల సురేష్, ఢిల్లీ పరమేష్, సాజిత్ తదితరులు పాల్గొన్నారు. పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పేదల రేషన్ బియ్యం పక్కదారిపై కలెక్టర్‌కు పిర్యాదు

### - జాలపల్లిలో రేషన్ బియ్యం అక్రమ రవాణా కలకలం
### - డీలర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులకు గ్రామస్తుల ఫిర్యాదు



**తలకొండపల్లి, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని జాలపల్లి గ్రామంలో రేషన్ డీలర్ పాల్పడుతున్న అక్రమాలపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పేదలకు అందాల్సిన రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్న డీలర్ 'నాగులపల్లి వసంత'పై చర్యలు తీసుకోవాలని కోరుతూ.. జాలపల్లి గ్రామ సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో గ్రామస్థులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఐఏఎస్, రంగారెడ్డి జిల్లా సివిల్ సప్లై అధికారి (డిసిఎస్ఓ) కె. వనజత, కందుకూరు ఆర్డీఓ ఎన్. జగదీశ్వర్ రెడ్డిలతో పాటు తలకొండపల్లి తహశీల్దారు రమేష్ కుమార్‌లకు ఫిర్యాదు పత్రాలను అందజేశారు. గత గురువారం ఏప్రిల్ 23న రేషన్ డీలర్, 'అశోక్ లేలాండ్' వాహనం (నెంబర్: టా 10 జణ 1744) ద్వారా సుమారు 21 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని ప్లాస్టిక్ బస్తాలలో అక్రమంగా తరలిస్తుండగా గ్రామస్తులు పట్టుకున్నారు. దీనిపై అప్పట్లోనే స్థానిక అధికారులకు ఫిర్యాదు చేశారు. గత కొంతకాలంగా డీలర్ ఇలాగే అక్రమాలకు పాల్పడుతున్నారని, ప్రభుత్వం పేదల కోసం సరఫరా చేస్తున్న బియ్యాన్ని దారి మళ్లించి సొమ్ము చేసుకుంటున్నారని గ్రామస్తులు తీవ్ర ఆరోపణలు చేశారు. డీలర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరారు. అక్రమాలకు పాల్పడుతున్న సదరు డీలర్‌ను వెంటనే తొలగించి, గ్రామానికి కొత్త డీలర్‌ను నియమించాలని వారు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జాలపల్లి గ్రామ సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్, ఉప సర్పంచ్ ఇంద్రాకంటి శ్రీశైలం గౌడ్, వార్డు సభ్యులు జగదీష్ గౌడ్, రాఘవేంద్ర, శోభ అశోక్, తిరుపతి, గోవర్ధన్, అశోక్, మధుసూదన్ రెడ్డి, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

### - ఏఎంసీ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి
### - ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం
### - కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**యాచారం, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి):** రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. యాచారం, చింతపట్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఎంసీ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. దళారీ వ్యవస్థ ప్రమేయం లేకుండా రైతులకు మద్దతు ధర కల్పించే దిశగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. రైతాంగం ఆరుగాలం కష్టించి పనిచేసి పండించిన పంటను దళారులకు తక్కువ ధరకే విక్రయించి నష్టపోవద్దన్నారు. ఏ గ్రేడుకు క్వింటాల్ కు రూ. 2,389, సాధారణ రకం వడ్లకు క్వింటాల్ కు రూ. 2,369 ప్రభుత్వం చెల్లిస్తుందని సన్న వడ్లకు అదనంగా రూ. 500 బోనస్ ఇస్తుందని చెప్పారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ తొట్ల రమేష్, ఐకెపి ఎపిఎం రవీందర్, వ్యవసాయ అధికారి రవినాథ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అక్బర్, ఐక్యత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ ఆలయంలో సత్యనారాయణ స్వామి 18వ కళ్యాణం ఘనంగా

### - ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహణ -- ముఖ్య అతిథిగా జంపన ప్రతాప్ హాజరు



**బోయిన్ పల్లి, ఏప్రిల్ 27. (ప్రజా జ్యోతి):** ఆర్టీఏ కార్యాలయం ఎదురుగా ఉన్న శ్రీ వీర్ హనుమాన్ ఆలయంలో సోమవారం రమ సహిత శ్రీ సత్యనారాయణ స్వామి వారి 18వ కళ్యాణ మహోత్సవం భక్తి శ్రద్ధల మధ్య కన్నుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై స్వామి వారి కళ్యాణంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియమ నిష్టలతో భక్తి శ్రద్ధలతో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం ఆచరిస్తే కోరిన కోరికలు నెరవేరి, స్వామివారి కరుణ కటాక్షాలు లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, అర్చకులు ఎం.ఎస్. ఉమాలింగం, ఎస్.యూ. దయాలింగం, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయాలు స్ఫూర్తిదాయకం

### - జాతరను విజయవంతం చేయాలి
### - మున్సిపల్ చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డి



**చేవెళ్ల ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి):** మహనీయుల ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని మున్సిపల్ చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డి అన్నారు. ఈ నెల 30న నిర్వహించనున్న మహనీయుల జాతరను ఘనవిజయవంతం చేయాలని పిలుపునిస్తూ జాతరకు సంబంధించిన పోస్టర్‌ను మున్సిపల్ కమిషనర్ వెంకటేశం, కౌన్సిలర్లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహనీయుల సేవలు, త్యాగాలు సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. యువత మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని సేవా భావంతో ముందుకు సాగాలని సూచించారు. సమాజంలో ఐక్యత, సామాజిక చైతన్యం పెంపొందించేందుకు మహనీయుల జాతర ఒక మంచి వేదికగా నిలుస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పాల్గొని జాతరను విజయవంతం చేయాలని, మహనీయుల ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. వారి సేవలను స్మరించుకుంటూ సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశం, కౌన్సిలర్లు, శైలజ ఆగిరెడ్డి, దూత మల్లేష్, కృష్ణ నాయక్, దేవులపల్లి శ్రీనివాస్ రెడ్డి, తాళ్లపల్లి నర్సింలు, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్, కమిటీ సభ్యులు ఏర్పుల మల్లేష్, రామస్వామి
మున్సిపల్ సిబ్బంది, పాల్గొన్నారు.

# ఓల్డ్ బోయినపల్లిలో బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా

### జండా ఆవిష్కరణ, టపాసులు -- స్వీట్లు పంచున మాజీ కార్పొరేటర్ ముద్దం

**బోయిన్ పల్లి, ఏప్రిల్ 27. (ప్రజా జ్యోతి):** బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఓల్డ్ బోయినపల్లిలో మాజీ హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జెండాను ఎగురవేసి టపాసులు పేల్చి, స్వీట్లు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి బాటలు వేసి తెలంగాణను దేశంలోనే గొప్ప రాష్ట్రంగా తీర్చిదిద్దారని గుర్తు చేశారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలులో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సెక్రటరీ హరినాథ్, బోయినపల్లి రిటైల్ కూరగాయల మార్కెట్ చైర్మన్ మక్కాల సత్యనారాయణ, సీనియర్ నాయకులు కర్రె జంగయ్య, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇజాజ్ భాయ్, మహిళా అధ్యక్షురాలు లలిత గౌడ్, గడ్డం నర్సింగ్ రావు, ఖదీర్ బాయ్, సర్వర్ బాయ్, సంతోషి, దుర్గ రోజా, సునంద, కమల దేవి, పద్మ, కవిత, ఐలేష్, పిట్ల రాజు, మట్టి శ్రీనివాస్, రాజు గౌడ్, పోచయ్య, వెంకటేష్, కృష్ణారెడ్డి, సంపత్, స్వామి, రాజేష్, సుందర్, సాయిల్ అన్న, శ్రీనివాస్ రెడ్డి, గణేష్ తదితరులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి రథోత్సవం



**తలకొండపల్లి, ఏప్రిల్27 (ప్రజాజ్యోతి)** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ వెంకటాపూర్ గ్రామంలో స్వయంభువుగా వెలసిన శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం ఉదయం అత్యంత వైభవంగా రథోత్సవం ఆలయ నిర్వహకులు వైభవోపేతంగా నిర్వహించారు. ఈ రథోత్సవంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని రథాన్ని లాగుతూ తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. అలాగే మహిళలు స్వామి వారికి నిండు కుండలో నీళ్ల సాగపెడుతూ మొక్కలు చెల్లించుకున్నారు. భక్తులు గోవిందా..గోవిందా అంటూ రథాన్ని ముందుకు లాగడంతో ఆ ప్రాంతం అంతా గోవింద నామస్మరణతో మార్మోగింది. రథోత్సవానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బూజూరి పుష్పమ్మ అంజన్ రెడ్డి,ఆలయ చైర్మన్ మొగిలి శెట్టి జగన్,వైస్ చైర్మన్ ఢిల్లీ నిరంజన్,ఉప సర్పంచ్ చంద్రశేఖర్,కమిటీ సభ్యులు ఆంజనేయులు గౌడ్,రఘుమారెడ్డి,బురమోని అంజయ్య,బురమోని లక్ష్మీనారాయణ,వార్డు సభ్యులు గొర్రె మల్లేష్ ముదిరాజ్,శివ కుమార్ గౌడ్,బాషమోని మల్లేష్ నాయకులు బురమోని శ్రీకాంత్,శివరాజ్ గౌడ్‌లతో పాటు ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు మహిళలు తదితరులు ఉన్నారు.

## ఉప్పల్ లో బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

### ముఖ్యఅతిథిగా రాగిడి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు, బీఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉప్పల్ కమాన్ వి టీ రోడ్ వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు పిల్లి నాగరాజు పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు అలాగే మల్కాజ్‌గిరి బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి హాజరై శు భాకాంక్షలు తెలిపారు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కంటెస్టెడ్ కార్పొరేటర్ అరటికాయల భాస్కర్ మేకల మధుసూదన్ రెడ్డి పూడూరి జితేందర్ రెడ్డి ఆకుల మహేందర్ అన్య బాలకృష్ణ లతోపాటు సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శులు, ఉద్యమకారులు, కార్యకర్తలుపార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## చలివేంద్రాన్నిప్రారంభించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయినపల్లి, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ సోమవారం బ్రూక్ బాండ్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీ వాసులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవి తీవ్రత పెరుగుతున్న ఈ సమయంలో చలివేంద్రాలు ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని తెలిపారు. ముఖ్యంగా బాటసారుల దాహార్తిని తీర్చడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మే 8 నుండి 10 వరకు హెచ్ జెఎఫ్ ఫెయిర్

### - దక్షిణ భారతదేశ ప్రముఖ జ్యువెలరీ ఫెయిర్ పునరాగమనం..
### - తొలిసారిగా రిటైల్ సింపోజియం, హై-ఇంపాక్ట్ షో ఫీచర్లు



**సోమాజిగూడ,ఏప్రిల్27(ప్రజాజ్యోతి) :** ఇన్ఫర్మా మార్కెట్స్ ఇన్ ఇండియా సంస్థ, హైటెక్ సిటీ జ్యువెలరీ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ సహకారంతో 18వ ఎడిషన్ 'హైదరాబాద్ జ్యువెలరీ పెర్ల్ అండ్ జెమ్ ఫెయిర్' ను నిర్వహించనుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మీడియా ముఖంగా మేనేజింగ్ డైరెక్టర్ యోగేష్ ముద్రాస్ మాట్లాడుతూ హెచ్‌జేఎఫ్ కు ఉన్న 18 ఏళ్ల ఘనమైన వారసత్వం గురించి వివరించారు. దక్షిణ భారతదేశంలోనే ప్రముఖ బి2బి జ్యువెలరీ సోర్సింగ్ షోగా గుర్తింపు పొందిన ఈ ప్రదర్శనలో, ఈసారి సరికొత్త నాలెడ్జ్ ఆధారిత కార్యక్రమాలను, పరిశ్రమల మధ్య చర్చలను పెంపొందించేలా ప్రత్యేకంగా రూపొందించిన షోకేస్‌లను పరిచయం చేస్తున్నారన్నారు. ఈ షోను మరింత బలోపేతం చేస్తూ మొదటిసారిగా జవేరీ బజార్ పెవిలియన్‌ను ఏర్పాటు చేస్తున్నారు. దీని ద్వారా ముంబైలోని ప్రసిద్ధ జవేరీ బజార్‌కు చెందిన ప్రముఖ తయారీదారులు మొదటిసారిగా హైదరాబాద్‌కు రానున్నారు. వీటితో పాటు రేణు చౌదరితో 'సంవాద్' అనే ఆన్-సైట్ పాడ్‌కాస్ట్ సిరీస్‌ను కూడా ప్రారంభించనున్నారు. అలాగే, ఆర్టిసన్ జోన్ ద్వారా కరీంనగర్‌కు చెందిన వెండి ఫిలిగ్రీ హస్తకళల యొక్క అద్భుతమైన వారసత్వాన్ని ప్రత్యేకంగా ప్రదర్శించనున్నారు. పెళ్లిళ్లు మరియు పండుగల కొనుగోళ్లు అధికంగా ఉండే సమయానికి ముందే జరుగుతున్న హెచ్‌జేఎఫ్ 2026, రిటైలర్లకు కొత్త కలెక్షన్లను సేకరించడానికి, మారుతున్న ట్రెండ్స్‌ను గుర్తించడానికి మరియు సప్లయర్ నెట్‌వర్క్‌లను బలోపేతం చేసుకోవడానికి ఒక గొప్ప అవకాశాన్ని కల్పిస్తుంది. ఈ ప్రదర్శనకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ మరియు మహారాష్ట్రల నుండి వ్యాపారులు వస్తారని భావిస్తున్నారు. దీనివల్ల ప్రాంతీయంగా బలమైన భాగస్వామ్యం లభించనుందన్నారు. ఈ షోలో ఎం శశి బదాలియా, ముక్తి గోల్డ్, అంజా జ్యువెలర్స్, శ్రద్ధా జ్యువెలర్స్, మానెపల్లి జ్యువెలర్స్, దేవాన్ష్ జ్యువెలర్స్, రిషబ్ జ్యువెలర్స్, అంబికా సిల్వర్ వంటి ప్రముఖ బ్రాండ్లతో పాటు ఇంకా మరెన్నో సంస్థలు పాల్గొంటున్నాయి. ఆధునిక జ్యువెలరీ వ్యాపారాల మారుతున్న అవసరాలకు తగ్గట్టుగా బంగారం, వజ్రాలు, వెండి, విలువైన రాళ్లు, ముత్యాలు మరియు జ్యువెలరీ టెక్నాలజీకి సంబంధించిన వివిధ రకాల ఎగ్జిబిటర్లు ఇక్కడ కొలువుదీరనున్నారన్నారు.

## మల్కాజ్‌గిరి ప్రజల గృహ హక్కుల పరిరక్షణకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కృషి వేగం



**అల్వాల్ ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)** మల్కాజ్‌గిరి నియోజకవర్గ ప్రజల గృహ ఆస్తి హక్కుల పరిరక్షణ కోసం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కృషి మరింత వేగం అందుకుంది. వక్ఫ్ బోర్డు క్లెయిమ్స్ కారణంగా స్థానికంగా నెలకొన్న భూముల వివాదాలపై స్పష్టత తీసుకురావడానికి ఆయన సంబంధిత ఉన్నతాధికారులను సంప్రదిస్తున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు ప్రధాన కార్యనిర్వాహక అధికారి మహమ్మద్ అసదుల్లా ను మర్యాదపూర్వకంగా కలిసి సమస్య తీవ్రతను వివరించారు. నియోజకవర్గంలోని పలు కాలనీల్లో నివసిస్తున్న వందలాది కుటుంబాలు తమ గృహ ఆస్తులపై హక్కుల విషయంలో అనిశ్చితి ఎదుర్కొంటున్నట్లు ఆయన ప్రస్తావించారు. ఇటీవల మెడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ను కలిసి ఈ సమస్యపై చర్చించిన విషయాన్ని కూడా ఎమ్మెల్యే గుర్తు చేశారు. ప్రజల ఆందోళనలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. తప్పుగా నమోదైన సర్వే నంబర్ల భూములపై వక్ఫ్ బోర్డు క్లెయిమ్స్ నమోదు చేయడం వల్ల చట్టబద్ధంగా ఆస్తులు కొనుగోలు చేసిన యజమానులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. సంబంధిత భూములకు సేల్ డీడ్లు, లింక్ డాక్యుమెంట్లు, పహాణి పత్రాలు వంటి అన్ని చట్టబద్ధ ఆధారాలు ఉన్నప్పటికీ, నమోదు ప్రక్రియలు నిలిచిపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఆర్థిక, మానసిక ఒత్తిడికి గురవుతున్నారని పేర్కొన్నారు. అదనంగా, వివాదాస్పదంగా ఉన్న ఈ భూములు మల్కాజ్‌గిరి పరిధిలోకి రావని, ఇతర ప్రాంతాల పరిధిలోకి వస్తాయని హైకోర్టు తీర్పులు, జిల్లా కలెక్టర్ మరియు సర్వే అధికారుల ఉత్తర్వులు స్పష్టంగా తెలియజేశాయని ఎమ్మెల్యే వివరించారు. అయినప్పటికీ, సంబంధిత సర్వే నంబర్లను 22-ఎ నిషేధ జాబితాలో చేర్చడం వల్ల రిజిస్ట్రేషన్లు పూర్తిగా నిలిచిపోయిన పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వెంటనే ఆ సర్వే నంబర్లను 22-ఎ జాబితా నుంచి తొలగించి సాధారణ రిజిస్ట్రేషన్లు పునరుద్ధరించాల్సిందిగా వక్ఫ్ బోర్డు అధికారులను ఆయన కోరారు. ప్రజల గృహ హక్కుల పరిరక్షణ విషయంలో రాజీ పడబోమని స్పష్టం చేశారు. ఈ అంశాన్ని సమగ్రంగా పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామని వక్ఫ్ బోర్డు సీఈఓ మహమ్మద్ అసదుల్లా హామీ ఇచ్చారు. సంబంధిత శాఖలతో సమన్వయం సాధించి సమస్యకు పరిష్కారం కనుగొనే దిశగా చర్యలు చేపడతామని తెలిపారు. మల్కాజ్‌గిరి ప్రజల గృహ హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం త్వరితగతిన చర్యలు తీసుకోవాలని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే చేపట్టిన ఈ చర్యలు సమస్య పరిష్కారానికి దోహదపడతాయని భావిస్తున్నారు.

# సెయింట్ ఆంథోనీ హైస్కూల్‌లో 29వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ

### - ముఖ్య అతిథిగా చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి




**కూకట్‌పల్లి, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోత) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, వెంకటేశ్వర నగర్ డివిజన్ పాపిరెడ్డి నగర్ పరిధిలో ఆదివారం సెయింట్ ఆంథోనీ హైస్కూల్ 29వ వార్షికోత్సవ వేడుకలు అద్భుతంగా, ఉత్సాహభరితంగా జరిగాయి. పాఠశాల ప్రాంగణం విద్యార్థుల కళా ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సందడిగా మారింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఆయన ప్రసంగంలో విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలను పాఠశాల కరస్పాండెంట్ జీవన్ సూర్య, హెడ్మాస్టర్ దియానా జీవన్ సమన్వయంతో నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ప్రముఖుల్లో న్యూ జీనియస్ హైస్కూల్ కరస్పాండెంట్ మోహన లక్ష్మీరెడ్డి, సంజయ్ గాంధీ, కాలనీ అధ్యక్షుడు నారాయణ, డాకురి అక్కిరెడ్డి ఉండగా, వారిని శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శ్రీధర్ రెడ్డి చేతుల మీదుగా సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. ఈ వేడుకల్లో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థుల ప్రతిభ, పాఠశాల కృషి కలిసి ఒక అందమైన వేడుకగా నిలిచిన ఈ వార్షికోత్సవం అందరినీ ఆకట్టుకుంది.

# ‘నో పెట్రోల్’ బోర్డులతో షాక్‌లో ప్రజలు

### - బంకుల వద్ద భారీ క్యూలు -- ప్రజలు విలవిల



**అల్వాల్ ఏప్రిల్ 27: (ప్రజా జ్యోతి)** అల్వాల్లో పలు పెట్రోల్ బంక్ లో పెట్రోల్ కొరత తీవ్రరూపం దాల్చింది. పలు ప్రాంతాల్లో పెట్రోల్ బంకుల వద్ద భారీగా వాహనాల క్యూలు కనిపిస్తున్నాయి. ఉదయం నుంచే ప్రజలు లైన్లలో నిలబడి పెట్రోల్ కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. కొన్ని చోట్ల ‘నో పెట్రోల్’ బోర్డులు పెట్టి బంకులు మూసివేయడం ఆందోళన కలిగిస్తోంది. రోజువారీ పనుల కోసం వాహనాలపై ఆధారపడే ఉద్యోగులు, విద్యార్థులు, డెలివరీ సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గంటల తరబడి వేచి ఉన్నప్పటికీ పెట్రోల్ దొరకకపోవడంతో ప్రజల్లో అసహనం పెరుగుతోంది. పెట్రోల్ కోసం మూడు నుండి నాలుగు గంటల పాటు లైన్లలో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడింది. బంకుల వద్ద ట్రాఫిక్ సమస్యలు కూడా తలెత్తుతున్నాయి. కొంతమంది వాహనదారులు రాత్రివేళల్లోనే క్యూలో నిలబడి పెట్రోల్ కోసం ప్రయత్నిస్తున్నారు .మూడుగంటలుగా లైన్లో ఉన్నాం... ఇంకా పెట్రోల్ రాలేదు,” అని ఒక వాహనదారుడు ఆవే దన వ్యక్తం చేశాడు. “ఆఫీసుకి వెళ్లలేకపోతున్నాం... ఇది చాలా ఇబ్బంది,” అని మరో వ్యక్తి పేర్కొన్నారు. “పెట్రోల్ లేకపోతే మా పనులన్నీ ఆగిపోతున్నాయి,” అని డెలివరీ బాయ్స్ వాపోయారు. పెట్రోల్ సరఫరాలో అంతరాయం, రవాణా సమస్యలు లేదా డిమాండ్ అకస్మాత్తుగా పెరగడం వంటి కారణాల వల్ల ఈ పరిస్థితి ఏర్పడినట్లు తెలుస్తోంది. అయితే అధికారుల నుంచి స్పష్టమైన సమాచారం రాకపోవడం ప్రజల్లో మరింత ఆందోళన కలిగిస్తోంది. కొన్ని ప్రాంతాల్లో పెట్రోల్ అందక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తుండగా, బంకుల వద్ద స్వల్ప ఉద్రిక్త పరిస్థితులు నెలకొంటున్నాయి. పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఈ సమస్య తాత్కాలికమేనని, త్వరలోనే పెట్రోల్ సరఫరా సాధారణ స్థితికి వస్తుందని అధికారులు చెబుతున్నారు. అయినప్పటికీ ప్రజలు వెంటనే సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. పెట్రోల్ కొరతతో రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పరిస్థితి మరింత విషమించకుండా ఉండాలంటే అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

# కట్టడాల కుంభకోణం... టౌన్ ప్లానింగ్ పాత్ర ఏమిటి?

### - అల్వాల్ సర్కిల్ ప్రగతిశీల కాలనీ



**అల్వాల్ ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)** ప్రగతిశీల కాలనీ పరిధిలో అక్రమ నిర్మాణాలు రోజురోజుకూ పెరుగుతున్నాయన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. పట్టణ ప్రణాళిక నిబంధనలను బహిరంగంగా ఉల్లంఘిస్తూ బహుళ అంతస్తుల భవనాలు నిర్మాణం జరుగుతున్నప్పటికీ, వాటిని అడ్డుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం కేవలం నోటీసుల జారీతోనే సరిపెడుతున్నారన్న విమర్శలు స్థానికుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. “నోటీసులు ఇవ్వడం తప్ప అమలు చర్యలు ఎక్కడ?” అన్న ప్రశ్నలు ప్రజల్లో చర్చనీయాంశంగా మారుతున్నాయి. ప్రజల ఆరోపణల ప్రకారం, అనుమతులు తీసుకున్న ప్లాన్లకు విరుద్ధంగా అదనపు అంతస్తులు నిర్మించడం, స్టిల్ట్ ప్లస్ టూ అనుమతులతో నాలుగు అంతస్తుల వరకు నిర్మాణాలు కొనసాగించడం, సెట్బ్యాక్‌లు పూర్తిగా విస్మరించడం, రోడ్లకు ఆనుకుని కట్టడాలు చేపట్టడం వంటి ఉల్లంఘనలు బహిరంగంగానే జరుగుతున్నాయి. ముఖ్యంగా సెల్లార్ పార్కింగ్ కోసం కేటాయించిన స్థలాలను షాపులు, గోదాములుగా మార్చడం వల్ల కాలనీలో పార్కింగ్ సమస్య తీవ్రంగా మారిందని స్థానికులు చెబుతున్నారు. ఫిర్యాదులు చేసినా స్పందన లేకపోవడం పరిస్థితిని మరింత సంక్లిష్టం చేస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫిర్యాదు అందిన తర్వాత అధికారులు వచ్చి పరిశీలన చేసి నోటీసులు ఇస్తారు... కానీ ఆ తర్వాత ఎలాంటి కఠిన చర్యలు తీసుకోరని ఆరోపణలు ఉన్నాయి. నిర్మాణం ప్రారంభ దశలోనే అడ్డుకోవాల్సిన అధికారులు, భవనం పూర్తయిన తర్వాత కాగితాలపై చర్యలు చూపడం వల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం ఉండదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇక ఈ అక్రమ నిర్మాణాల ప్రభావం కాలనీ జీవన ప్రమాణాలపై స్పష్టంగా కనిపిస్తోంది. ఇరుకైన రహదారులు, పెరుగుతున్న ట్రాఫిక్‌పార్కింగ్ కొరత, డ్రైనేజ్ సమస్యలు, అత్యవసర పరిస్థితుల్లో అగ్నిమాపక వాహనాలకు మార్గం లేకపోవడం వంటి సమస్యలు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. నిర్మాణ భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్ల భవిష్యత్తులో ప్రమాదాలు జరిగితే బాధ్యత ఎవరిది అన్న ప్రశ్నలు కూడా లేవనెత్తబడుతున్నాయి. మరోవైపు, సాధారణ ప్రజలు చిన్న మార్పులు చేసినా వెంటనే నోటీసులు జారీ చేసే అధికారులు, భారీ స్థాయిలో జరుగుతున్న నిబంధనల ఉల్లంఘనల విషయంలో ఎందుకు మౌనం పాటిస్తున్నారన్న విమర్శలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. “సాధారణ పౌరుడికి ఒక న్యాయం... బిల్డర్లకు మరో న్యాయమా?” అన్న ప్రశ్నలు స్థానికుల్లో ఆగ్రహాన్ని పెంచుతున్నాయి. స్థానికుల అభిప్రాయం ప్రకారం, టౌన్ ప్లానింగ్ వ్యవస్థపై నమ్మకం తగ్గిపోతోంది. కేవలం నోటీసులతో సరిపెట్టడం కాకుండా, అక్రమ నిర్మాణాలపై కూల్చివేతలు, భారీ జరిమానాలు, శిక్షాత్మక చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే భవిష్యత్తులో అక్రమ నిర్మాణాలే సాధారణంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నా రు .ఇప్పటికైనా ఉన్నతా ధికారులు జోక్యం చేసుకుని ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, అక్రమ నిర్మాణా లను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతు న్నారు. ప్రగతిశీల కాలనీతో పాటు అల్వాల్ సర్కిల్ మొత్తం పరిధిలో కఠినంగా నిబంధనలు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. “నోటీసు లు కాద… అమలు చర్యలు కావా లి. అక్రమ నిర్మాణాలపై ఉ క్కుపాదం మోపా ల్సిన సమయం వచ్చింది” అని స్థానికులు స్పష్టం చేస్తున్నారు.



## రాత్రి నిద్రపోయి.. ఉదయానికి శవంగా!

### - చేవెళ్లలో యువ ప్రైవేట్ ఉద్యోగి ఆకస్మిక మృతి

**చేవెళ్ల ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి):** రాత్రి నిద్రపోయిన యువ ప్రైవేట్ ఉద్యోగి ఉదయం ఎంతసేపటికీ లేవకపోవడంతో కుటుంబంలో విషాదం నెలకొంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చేవెళ్ల పట్టణంలోని సాయిరాం నగర్ కాలనీలో నివసిస్తున్న పాసం శ్రీరామ్ (28) అనూహ్యంగా మృతి చెందాడు. స్నేహితులు వెంటనే ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఆంధ్రప్రదేశ్‌లోని నందమూరి తారక రామారావు జిల్లా, జగ్గయ్యపేట మండలం, తొర్రగుంటపాలెం గ్రామానికి చెందిన శ్రీరామ్ ప్రస్తుతం చేవెళ్లలోని సాయిరాం నగర్ కాలనీలో నివాసముంటూ ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. ఈ నెల 25వ తేదీ రాత్రి నిద్రపోయిన అతడు.. 26వ తేదీ ఉదయం ఎంతసేపటికీ లేవకపోవడంతో స్నేహితులు అనుమానం వ్యక్తం చేశారు. వెంటనే చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, డ్యూటీ వైద్యుడు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ విషయాన్ని అతని సహోద్యోగి మణివర్మ్రుని సంతోష్.. శ్రీరామ్ తండ్రి పాసం నాగేశ్వరరావుకు సమాచారం అందించారు. దీంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి చేరుకుని కన్నీరుమున్నీరయ్యారు. మృతిపై కుటుంబ సభ్యులకు ఎలాంటి అనుమానాలు లేకపోవడంతో పోలీసులు కేసు నమోదు చేసి తదుపరి విచారణ చేపట్టారు.



# ఆపదలో ఉన్న స్నేహితునికి స్నేహితుల ఆపన్న హస్తం

### సాయం అందజేసి ఔదార్యం చాటుకున్న స్నేహితులు



**యాచారం, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి):** ఆపదలో ఉన్న తమ స్నేహితునికి ఆపన్న హస్తం అందించి అండగా నిలవడంతో తమ స్నేహం వెల్లి విరిసింది. నందివనపర్తికి చెందిన కర్ణముని వెంకటేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. నగరంలో చికిత్స పొందుతున్న వెంకటేష్ కు కుటుంబీకులు అప్పులు చేసి వైద్యం చేయిస్తున్నారు. ఈ నేపథ్యంలో విషయం తెలుసుకున్న 2003 – 2004 ఎస్ఎస్సి బ్యాచ్ కి చెందిన వెంకటేష్ పూర్వ స్నేహితులంతా సాయం అందించాలన్న సంకల్పంతో ఆర్థిక సాయం అందించేందుకు నడుం బిగించారు. ఈ క్రమంలో పూర్వ స్నేహితులంతా కలిసి 2 లక్షల 15 వేల రూపాయలు పోగు చేశారు. ఆస్పత్రిలో ఉన్న వెంకటేష్ ను సోమవారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యుల్ని కలిసి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అనంతరం వెంకటేష్ కుటుంబీకులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. తాము అందజేసిన సాయంతో వెంకటేష్ ఆరోగ్యం మెరుగుపడాలని వారంతా ఆకాంక్షించారు. భవిష్యత్తులో వెంకటేష్ కు మరింత అండగా ఉంటామని చెప్పారు. కార్యక్రమంలో పలువురు పూర్వ స్నేహితులు ఉన్నారు.

# ఎండల వేళ అప్రమత్తంగా ఉండాలి

### - చిన్నపిల్లలు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి

### - మాజీ ఎంపీటీసీ సోమనుగుర్తి శ్రీనివాస్



**చేవెళ్ల ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి):** వేసవికాలంలో గ్రామ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కండ్లపల్లి మాజీ ఎంపీటీసీ సోమనుగుర్తి శ్రీనివాస్ సూచించారు. ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉండటంతో మధ్యాహ్న సమయంలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు అవసరం లేకుండా బయటకు వెళ్లకుండా ఉండాలని తెలిపారు. శరీరానికి తగినంత ద్రవాలు అందేలా ఎక్కువగా నీరు, మజ్జిగ, కొబ్బరినీళ్లు తీసుకోవాలని సూచించారు. బయటకు వెళ్లాల్సి వస్తే తలపై కప్పు, టోపీ లేదా గుడ్డ వాడాలని చెప్పారు. వృద్ధులు, చిన్నపిల్లలు ఎండలో ఎక్కువసేపు ఉండకుండా చూసుకోవాలని, తలనొప్పి, అలసట, అధిక చెమటలు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరారు. ప్రజలందరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, వేసవి ప్రభావం నుంచి రక్షణ పొందాలని ఈ సందర్భంగా సోమనుగుర్తి శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

# కడుపునొప్పి భరించలేక మహిళ మృతి

### - చికిత్స పొందుతూ మృతి.. కేసు నమోదు చేసిన పోలీసులు



**చేవెళ్ల, ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి):** కడుపునొప్పి భరించలేక ఎరువుల మందు తాగిన మహిళ చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఊరెల్ల గ్రామానికి చెందిన కందికొండ కృష్ణవేణి (40) మృతురాలు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఊరెల్ల గ్రామానికి చెందిన కందికొండ శ్రీనివాస్ (50) వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఆయన భార్య కృష్ణవేణి గత కొన్ని సంవత్సరాలుగా కడుపునొప్పితో బాధపడుతోంది. నొప్పి ఎక్కువ కావడంతో ఈ నెల 26 న తెల్లవారుజామున సుమారు 4.30 గంటలకు ఇంట్లో ఎరువుల మందు తాగింది. గమనించిన భర్త శ్రీనివాస్, కుమారుడు ప్రసాద్ వెంటనే ఆమెను చేవెళ్ల పీఎంఆర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం వికారాబాద్ మిషన్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ అదే రోజు సాయంత్రం 4.30 గంటలకు ఆమె మృతి చెందినట్లు డ్యూటీ వైద్యుడు నిర్ధారించారు. భర్త శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నేడు ఎమ్మెల్యే రాక

**కేశంపేట ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)** షాద్నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ కేశంపేట మండల కేంద్రంలో పర్యటించనున్నట్లు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గూడ వీరేశం తెలిపారు ఆవాజ్ మియా పడకల్పాపిరెడ్డి గూడెం గ్రామాలలో 9.00 గంటలకు బీటీ రోడ్లకు భూమి పూజ నిర్వహిస్తారని కొండారెడ్డి పల్లి గ్రామంలో నీ ప్రభుత్వ పాఠశాలలో 9 30 గంటలకు విద్యార్థులకు సర్పంచ్ ఆనంద్ కుమార్ సొంత నిధులతో విద్యార్థులకు సైకిండ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు అదేవిధంగా కొత్తపేటలో మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గూడ వీరేశం తెలిపారు అదే విధంగా ఆయా గ్రామాల సర్పంచులు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు

## ఆలూరులో మహనీయుల జాతర పోస్టర్ ఆవిష్కరణ



**చేవెళ్ల ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి):** ఏప్రిల్ 30న జరిగే మహనీయుల జయంతి పురస్కరించుకుని నిర్వహించనున్న మహనీయుల జాతర కార్యక్రమానికి ఆలూరు గ్రామంలో వాల్ పోస్టర్ల ఆవిష్కరణతో శ్రీకారం చుట్టారు. గ్రామంలో నాయకులు, యువత కలిసి పోస్టర్లను విడుదల చేసి జాతరను ఘనంగా నిర్వహించాలని సంకల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహనీయుల జయంతి కేవలం ఒక వేడుక మాత్రమే కాకుండా వారి ఆశయాలను స్మరించుకునే మహత్తర సందర్భమని తెలిపారు. సమాజానికి మార్గదర్శకులైన మహనీయుల సేవలను ప్రతి ఇంటికీ చేర్చేలా ఈ జాతర ఉపయోగపడాలని పేర్కొన్నారు. ప్రజలు, ముఖ్యంగా యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మహనీయుల బాటలో నడుస్తూ సేవాభావంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, యువజన సంఘాల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.


## పోరాటాల ప్రతీక గులాబీ జెండా -- మహేష్ రెడ్డి

### బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ



**పరిగి, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి):** భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పరిగిలో మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్రెడ్డి తన నివాసంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా గులాబీ జెండా నిలిచిందన్నారు. అలుపెరగని పోరాటాలతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఈ జెండా, అభివృద్ధిలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీపీ అరవింద్ రావు పంతులు, కౌన్సిలర్లు, మీర్ తాహేర్ అలీ, శివన్నోళ్ల భాస్కర్, రవికుమార్, మీదిగడ్డ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ ఎదిరే కృష్ణాతో పాటు యువ నాయకులు బలాల, శ్రవణ్ కుమార్, ఆసిఫ్, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యాన శాఖ నర్సరీలో మామిడి ఫలసాయం బహిరంగ వేలం



**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 27( ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా ప్రభుత్వ ఉద్యాన నర్సరీలోని మామిడి చెట్ల ఫలసాయం బహిరంగ వేలం ఈ నెల 28న ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి ఎంఏ సత్తార్ తెలిపారు. ఆర్డిఓ కార్యాలయం పక్కన ఉన్న నర్సరీ ప్రాంగణంలో ఈ వేలం జరుగుతుంది. వేలంలో పాల్గొనదలచిన వారు రూ. 5,000 నగదు డిపాజిట్ చెల్లించి బహిరంగంగా బిడ్ ఇవ్వాల్సి ఉంటుంది. అత్యధిక ధరకు బిడ్ చేసిన వారికి మాత్రమే కౌలు అనుమతిస్తారు. విజయవంతమైన బిడ్డర్ వెంటనే మొత్తం సొమ్ములో సగం చెల్లించాలి. పూర్తి మొత్తం చెల్లించిన తరువాత మాత్రమే పంట కోయడానికి అనుమతి ఉంటుంది. ఈ కౌలు గడువు జూన్ 15, 2026 వరకు అమల్లో ఉంటుంది. పంట సంరక్షణ, నీటి నిర్వహణ, కాపలా వంటి బాధ్యతలు కౌలు దారుడిదేనని అధికారులు స్పష్టం చేశారు. అనుకున్న ధర రాకపోతే వేలాన్ని రద్దు చేసే హక్కు తమకు ఉన్నదని అధికారులు తెలిపారు.

# పల్లెగుట్ట తాండలో గృహప్రవేశం ముఖ్యఅతిథిలు మండల ప్రెసిడెంట్ మన్నె శంకర్ యాదవ్ సర్పంచుల సంఘం అధ్యక్షుడు కోస్గి సురేందర్

**మోమిన్ పేట్. ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)** ఇజ్రా చిట్టెంపల్లీ అనుబంధ గ్రామం పల్లెగుట్ట తాండలో నిర్వహించిన జాటోత్ శంకర్ నాయక్ (బొట్యా) గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మన్నె శంకర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ల సంఘం అధ్యక్షులు కోస్గి సురేందర్లను బోట్య నాయక్ సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఐక్యత, అభివృద్ధి ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఇలాంటి శుభకార్యాలు సమాజంలో సానుకూల వాతావరణాన్ని నెలకొల్పుతాయని తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో తమ వంతు కృషి కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టెంపల్లి సుభాష్, మహేందర్ చారి, ఎస్సీ సెల్ అధ్యక్షులు కృష్ణ, సర్పంచ్ మోహన్, వెంకటరెడ్డి, రామ్ సింగ్, శ్రీను తదితరులు పాల్గొని గృహప్రవేశం సందర్భంగా గృహ



యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుక గ్రామంలో ఆనందోత్సాహాల మధ్య సాగి, నాయకులు -- కార్యకర్తల మధ్య ఐక్యతను ప్రతిబింబించింది.

# ప్రజల ఫిర్యాదులకు ఎల్లప్పుడూ పోలీస్ శాఖ అందుబాటులో ఉంటుంది

### - ఎస్పీ స్నేహ మెహ్రా

**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్27(ప్రజా జ్యోతి):** జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన "ప్రజావాణి" కార్యక్రమంలో భాగంగా ఎస్పీ స్నేహ మెహ్రా, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు. బాధితులతో నేరుగా మాట్లాడిన ఆమె, సంబంధిత ఎస్హెచ్ఓలతో ఫోన్లో సంప్రదించి కేసుల ప్రస్తుత స్థితిగతులను పరిశీలించారు. ఫిర్యాదులను సమగ్రంగా పరిశీలించిన అనంతరం బాధితులకు తగిన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రతి ఫిర్యాదుపై పారదర్శకంగా విచారణ జరిపి త్వరితగతిన న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజల ఫిర్యాదులను స్వీకరించేందుకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. ప్రజలు నేరుగా ఎస్పీ



కార్యాలయాన్ని సంప్రదించవచ్చని సూచించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి వినతిని కంప్యూటరైజ్ చేసి, వాటి పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తామని పేర్కొన్నారు.

# కొత్రేపల్లి ఫైరింగ్ రేంజ్‌లో పోలీసుల ప్రాక్టీస్

### - ఎస్పీ స్నేహ మెహ్రా పర్యవేక్షణ

**వికారాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి):** కొత్రేపల్లి ఫైరింగ్ రేంజ్‌లో నిర్వహించిన వార్షిక మొబిలైజేషన్ శిక్షణలో భాగంగా జిల్లా పోలీసు అధికారులు, ఎస్హెచ్ఓలు ఫైరింగ్ ప్రాక్టీస్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, హాజరై అధికారుల పనితీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆయుధాల వినియోగంలో నైపుణ్యం పెంపొందించుకోవడం అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించడానికి అవసరమని ఎస్పీ తెలిపారు. ప్రతి పోలీసు అధికారి ఆయుధాలపై పూర్తి ప్రావీణ్యం సాధించాలని సూచించారు. సీనియర్ అధికారులు తమ సిబ్బందికి ఫైరింగ్ ప్రాక్టీస్‌పై అవగాహన కల్పించాలని, భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ఇటువంటి శిక్షణలు పోలీసుల ధైర్యం, ఆత్మవిశ్వాసాన్ని పెంచి



శాంతిభద్రతల పరిరక్షణకు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.రాములు నాయక్, వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, తాండూర్ డిఎస్పి యాదయ్య, పరిగి డిఎస్పి శ్రీనివాస్, ఏ ఆర్ డి ఎస్ పి వీరేష్, సిఐలు ఆర్ఐలు తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కన్నతల్లిని కడ తీర్చిన కసాయి కొడుకు

- ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు చిత్రీకరించే యత్నం
- తాండూరు మండలం ఎల్మకన్నలో ఘటన
- నేరస్తుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు!
- కేసు నమోదు చేసినట్లు వెల్లడించిన
- కరణ్ కోట్ ఎస్సై వినోద్

**తాండూరు ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి :-** తాగుడుకు బానిసైనా కన్న కొడుకు మద్యం సేవించేందుకు డబ్బులు ఇవ్వలేదనే కోపంతో కన్నతల్లిని హత్య చేసిన ఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. కరణ్ కోట్ ఎస్సై వినోద్ తెలిపిన వివరాల ప్రకారం తాండూరు మండలం ఎల్మకన్న గ్రామానికి చెందిన రుకాయ బేగం (50) అనే మహిళాను కన్న కొడుకు షేక్ మహబూబ్ అనే వ్యక్తి తాగుడుకు బానిసై రోజు మద్యం సేవించి ఇంట్లో గొడవపడేవాడని మృతురాలి కూతురు మునీర బేగం కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై వివరించారు. షేక్ మహబూబ్ అనే వ్యక్తి మద్యం తాగడానికి ఆదివారం రాత్రి 9 గంటల సమయంలో తాగుడు కోసం డబ్బులు అడుగుతే తన తల్లి ఇవ్వలేనందున ఆమెతో గొడవపడి కట్టేతో మృతురాలి తలపై, గొంతుపై, చెవి పైన బలంగా దాడి చేసినట్లు చెప్పారు. దీంతో స్పృహ కోల్పోయి కింద పడడటంతో గమనించిన నిందితుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుందని చిత్రీకరించేందుకు ఆమె మెడకు చీరను చుట్టి ఇంట్లోని ఓ దూలానికి కట్టినాడని స్థానికులు చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాండూరు జిల్లా ఆసుపత్రికి తరలించి నేరస్థుడిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై చెప్పారు.



# "సేఫ్ యూత్ -- స్ట్రాంగ్ నేషన్": వికారాబాద్ పోలీసుల షార్ట్ ఫిల్మ్ పోటీలు




**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి):** ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక '99 రోజుల క్యాంపెయిన్'లో భాగంగా వికారాబాద్ జిల్లా పోలీస్ శాఖ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. సమాజంలో సామాజిక స్పృహ పెంపొందించేందుకు జిల్లా స్థాయి షార్ట్ ఫిల్మ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపారు. "సేఫ్ యూత్ -- స్ట్రాంగ్ నేషన్" నినాదంతో నిర్వహించే ఈ పోటీలు ఏప్రిల్ 27 నుంచి మే 2 వరకు కొనసాగనున్నాయి. సైబర్ క్రైమ్ నివారణ, మహిళలు--పిల్లల రక్షణ, డ్రగ్స్ దుష్ప్రభావాలు, ట్రాఫిక్ నిబంధనలు, ఏటీఎం,జాబ్,గిఫ్ట్ మోసాలు, న్యాయ విజ్ఞానం, ఆత్మహత్యల నివారణ వంటి అంశాలపై 2--3 నిమిషాల లఘు చిత్రాలను రూపొందించాలి. జిల్లాలోని యువత, విద్యార్థులు, కంటెంట్ క్రియేటర్లు పాల్గొనవచ్చు. ఎంపికైన టాప్-5 చిత్రాలకు నగదు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించడంతో పాటు ప్రజా ప్రదర్శనకు అవకాశం కల్పించనున్నారు. పోటీదారులు తమ వీడియోలను పేరు, ఫోన్ నంబర్‌తో కలిసి 9948542227 నంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపాలి. మరిన్ని వివరాలకు 8712670020 నంబర్‌ను సంప్రదించవచ్చు. కెమెరా ద్వారా సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడానికి ఇది మంచి వేదికగా నిలుస్తుందని

# స్వీయ గణనకు శ్రీకారం

## -కలెక్టర్ దీపక్ తివారి ముందడుగు





**వికారాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి):** జనగణన కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ దీపక్ తివారి స్వయంగా స్వీయ గణన (సెల్ఫీ ఎన్యూమరేషన్) నమోదు చేసుకుని ప్రజలకు ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన స్వీయ గణనకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ప్రతి పౌరుడు జనగణనలో చురుకుగా పాల్గొని, సరిగ్గా తమ వివరాలను నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ఆధునిక సాంకేతికతను ఉపయోగించి సులభంగా స్వీయ గణన ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చని తెలిపారు. జనగణన ద్వారా ప్రభుత్వానికి ప్రజల అవసరాలు, అభివృద్ధి ప్రణాళికలు రూపొందించేందుకు అవసరమైన సమాచారం లభిస్తుందని పేర్కొన్నారు. అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని స్వీయ గణనలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# బాలల భద్రత -- డ్రగ్స్ రహిత సమాజం కోసం 6 రోజుల ప్రత్యేక కార్యక్రమాలు"






**వికారాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక"లో భాగంగా, ఏప్రిల్ 27 నుంచి మే 2 వరకు రాష్ట్రవ్యాప్తంగా "బాలల భద్రత, రక్షణ డ్రగ్స్ రహిత సమాజం"పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ దీపక్ తివారి తెలిపారు. సోమవారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అధికారులతో మాట్లాడుతూ, ప్రతి గ్రామం విద్యాసంస్థల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు. విద్యార్థులు, యువత, తల్లిదండ్రులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై వివరించాలని సూచించారు. బాలల భద్రతపై పోక్సో చట్టం, గుడ్ టచ్--బ్యాడ్ టచ్, సోషల్ మీడియా జాగ్రత్తలు, బాల్య వివాహాల నివారణ వంటి అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. అలాగే షీ టీమ్స్ వంటి రక్షణ వ్యవస్థల ప్రాముఖ్యతను తెలియజేయాలని చెప్పారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లల ప్రవర్తనపై నిఘా ఉంచి వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దడంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు, పోలీస్ యంత్రాంగం భాగస్వామ్యం కానున్నట్లు తెలిపారు.

# వీర శైవ సమాజం అధ్యక్షుడుగా తంబాకు చంద్రశేఖర్

**తాండూరు ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి :-** తాండూరు పట్టణంలోని వీరశైవ సమాజం ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించారు. ఇందులో నూతనంగా ఎన్నికైన అభ్యర్థులలో కమిటీ అధ్యక్షుడిగా తంబాకు చంద్రశేఖర్,గౌరవ అధ్యక్షులుగా గూలి పరమేశ్వర్ స్వామి, ఉపాధ్యక్షుడిగా శెట్టి భాస్కర్,కార్యదర్శిగా వాలి శ్రవణ్ కుమార్, ఉప కార్యదర్శిగా ఆడికి శశాంక్, కోశాధికారిగా కందనెల్లి ప్రకాశం లు ఎన్నికైనట్లు ఎన్నికల ప్రధాన అధికారి బి. నారాయణ వెల్లడించారు. అనంతరం నూతనంగా ఏర్పడిన అధ్యక్ష కార్యదర్శులతో పాటు కమిటీ సభ్యులను ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో సమాజం పెద్దలు,నూతన కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# మండల కేంద్రంలో కమర్షియల్ సిలిండర్ వాడని ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు రెస్టారెంట్లు

## గ్యాస్ కొరతతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు



**కుల్కచర్ల మండలం ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి)** కుల్కచర్ల మండల కేంద్రంలో ప్రతి రోజు ఉదయం 8 గంటల నుండి లైన్ లో నిలబడి ఉన్నా కూడా గ్యాస్ సిలిండర్ దొరకడం లేదని స్థానికులు తెలిపారు ఒకవైపు గ్యాస్ కొరతతో ఇబ్బంది పడుతున్న ప్రజలు మరోవైపు కమర్షియల్ సిలిండర్లు వాడవలసిన ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు రెస్టారెంట్ల యజమాన్యం ఇష్టానుసారంగా ఇండ్ల లో వాడే సిలిండర్లను వాడుతున్నారు దీనిపైన ప్రజలు ఎంతో ఆగ్రహం వ్యక్తం చేశారు గృహాలకు వాడే వంట గ్యాస్ ని ఇలా పక్కదారి పట్టడంతో తమకు అన్యాయం జరుగుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు



# స్మార్ట్ ఫోన్లు బైకులు పిల్లలకు ఇవ్వకండి ఎస్సై రమేష్ కుమార్



**కుల్కచర్ల మండలం ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)** కుల్కచర్ల చౌడపూర్ మండల ప్రజలను ఉద్దేశించి వేసవి సెలవులు ఉన్నందువల్ల పిల్లలకు స్మార్ట్ ఫోన్లు బైకులు ఇవ్వడం వల్ల తప్పుదోవ పట్టే ప్రమాదం ఉందన్నారు ఖాళీగా ఉండకుండా స్పోకెన్ ఇంగ్లీష్ మరియు కంప్యూటర్ శిక్షణ ఇతర నైపుణ్య శిక్షణ ఇప్పించాలని వారు సూచి ంచారు పిల్లలను విజ్ఞానం వైపు నడిపి బావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని తల్లిదండ్రులను ఎస్ఐ రమేష్ కుమార్ కోరారు ఈ కార్యక్రమం లో కులక్చర్ల మండల పోలీస్ సిబ్బంది మరియు స్థానికులు ప్రజలు పాల్గొన్నారు

# బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్ర రావు జన్మదినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమాలు

## ఎన్ ఆర్ ఎస్ సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

**అల్వాల్ ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)** అల్వాల్ సర్కిల్ ఓల్డ్ ఆల్వాల్ లో బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్ర రావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మానవతా సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఏ ఆర్ ఎస్ సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాత అల్వాల్‌లోని (వాసిరెడ్డి వెంకట్ సునీల్ మెమోరియల్ సేవాశ్రమం) వృద్ధాశ్రమంలో నివసిస్తున్న వృద్ధులకు పండ్లు, అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని మొయి సుజాత, మోయి ప్రదీప్, మరిపి ప్రసన్న సమన్వయంతో నిర్వహించగా, వృద్ధులకు ఆహారం అందించడం ద్వారా సేవా భావాన్ని చాటారు. వృద్ధాశ్రమంలో ఉన్న పెద్దలకు పండ్లు అందజేస్తూ వారి ఆరోగ్యం, సంతోషం కోసం ఆకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మోయి సుజాత మాట్లాడుతూ, "సామాజిక బాధ్యతను గుర్తుంచుకుని సేవా కార్యక్రమాలు చేయడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని, ముఖ్యంగా ప్రముఖుల జన్మదినాలను ఈ విధంగా సేవా దినాలుగా జరుపుకోవడం సమాజానికి ఉపయోగకరమని" తెలిపారు. వృద్ధాశ్రమంలో నివసిస్తున్న





పెద్దలు ఈ సేవా కార్యక్రమాన్ని హర్షం వ్యక్తం చేస్తూ, తమను గుర్తుంచుకుని సహాయం చేసిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు తమకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, సేవా కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సేవా దృక్పథంతో నిర్వహించిన ఈ కార్యక్రమం సమాజంలో మానవత్వాన్ని మరింత బలపరిచే దిశగా నిలిచింది.